



రైతులతో మాట్లాడుతున్న నారా లోకేష్

బిజెపిని గద్దె దింపాలి...

- మైనారిటీలకు, దళితులకు కమ్యూనిస్టులు అండ - కర్నూలులో న్యాయ రాజధాని ఎక్కడ
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి - ప్రజాస్వామ్య హక్కులకు భంగం - సిపిఐ రాష్ట్ర నేత రామచంద్రయ్య

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో ఇప్పటికే అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, బిజెపిని గద్దె దింపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలిగించే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు పి.రామచంద్రయ్య పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా సోమవారం కర్నూలు నగరంలోని పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వద్ద సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. సిపిఎం, సిపిఐ నగర కార్యదర్శులు రాజశేఖర్, రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ప్రభాకర్ రెడ్డి, రామచంద్రయ్య ముఖ్య వక్తలుగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలపై అనేక భారాలు మోపిందన్నారు. కార్పొరేట్లకు ఊడిగం చేస్తోందని, కార్మికులు, రైతులను ఆదుకోవడం లేదని తెలిపారు. కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా అనేక చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు. దేశంలో ముస్లిం, మైనారిటీలు, దళితులు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ వర్గాలపై పెద్ద ఎత్తున దాడి జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేరన్నారు. ఈ వర్గాలకు అన్ని విధాలుగా కమ్యూనిస్టు పార్టీలు అండగా ఉంటాయని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంతవరకు అతిగతి లేదన్నారు. ఎక్కడ న్యాయ రాజధాని ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. కర్నూలు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ప్రభుత్వం ముందుకు రావడం లేదన్నారు. రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన విభజన హామీలను అమలు చేసేందుకు కేంద్రంపై పోరాటం చేయడంలో జగన్మోహన్ రెడ్డి విఫలమయ్యారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ బిజెపిని అంటగట్టుకుని ఉన్నారని తెలిపారు. వీరిని ప్రజలు తిరస్కరించాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లో బిజెపి అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీపై అక్రమ కేసులను పెట్టి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయకుండా చేసిందన్నారు. ప్రజాధనాన్ని లూటీ చేసిన వారికి బిజెపి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. అదానికి దేశ సంపదను కట్టబెట్టారని విమర్శించారు. మోడీని, జగన్ను రానున్న ఎన్నికల్లో గద్దె దింపడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయి మాట్లాడుతూ... ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సాగే పోరాటాల్లో ప్రజలు పాల్గొనాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ న్యూ సిటీ కార్యదర్శి రాముడు, సిపిఐ రాష్ట్ర నాయకులు మనోహర్ మాణిక్యం, జిల్లా నాయకులు జగన్నాథం పాల్గొన్నారు.



బహిరంగ సభనుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ప్రభాకర్‌రెడ్డి

పలుకరిస్తూ.. సమస్యలు వింటూ..

- 1100 మైలు రాయి చేరిన యువగళం
- నేడు కోడుమూరు నియోజకవర్గంలోకి

ప్రజాశక్తి - గోనెగండ్ల/ఎమ్మిగనూరు రూరల్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 86వ రోజు ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగింది. గోనెగండ్లలో పాదయాత్ర 1100 కిలోమీటర్ల మైలురాయి చేరుకుంది. అధికారంలోకి వచ్చాక ఎమ్మిగనూరు నియోజకవర్గంలో టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు ద్వారా సుమారుగా 10 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. సోమవారం ఎమ్మిగనూరు శివారు నుంచి ప్రారంభమైన పాదయాత్రకు దారి పొడవునా జనం నీరాజనాలు పలికారు. పాదయాత్రకు బయల్దేరే ముందు క్యాంపు సైట్‌లో ఎమ్మిగనూరు న్యాయవాదులు యువనేతను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎమ్మిగనూరు సబ్ స్టేషన్ వద్ద తారసపడిన కోసిగికి చెందిన వలస కూలీలతో యువనేత మాట్లాడి వారి కష్టాలు తెలుసుకున్నారు. కడిమెట్ల శివార్లలో అకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను లోకేష్ పరిశీలించి, రైతులను పరామర్శించారు. పొలంలో గొర్రెలు మేపుకుంటున్న గొర్రెల కాపరులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బుడగజంగాలు, ముస్లింలు, వికలాంగులు, ఎస్సీలు తదితరులు యువనేతను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. రాళ్లదొడ్డిలో మధ్యాహ్నం చేనేతలతో సమావేశమైన లోకేష్ వారి సాధకబాధకాలను తెలుసుకున్నారు. భోజన విరామానంతరం ప్రారంభమైన పాదయాత్ర గోనెగుండ్ల మీదుగా గాజులదిన్నె విడిది కేంద్రానికి చేరుకుంది. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, మాజీ ఎమ్మెల్సీ బిటి.నాయుడు, టిడిపి నియోజవర్గ ఇన్‌ఛార్జీ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఆహార కమిటీ మాజీ సభ్యులు గుడిసె కృష్ణమ్మ, టిజి.భరత్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, వైకుంఠం ప్రసాద్, వైకుంఠం జ్యోతి పాల్గొన్నారు.

ప్రకృతి కన్నెర్రజేసింది...ప్రభుత్వ పెద్దలు పత్తాలేరు!

కడిమెట్ల శివారులో అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలించి, రైతును లోకేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... పాదయాత్ర దారిలో ఏ రైతును కదిలించినా కష్టాలు, కన్నీళ్లే సమాధానంగా వస్తున్నాయన్నారు. గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పంటలు ఘోరంగా దెబ్బతింటే పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. రెండెకరాల మొక్కజొన్న వేస్తే పెట్టుబడి రూ.50 వేలు, కౌలు రూ.40 వేలు కలిపి రూ.90 వేలు పెట్టుబడి అయితే, ఇప్పటిదాకా రూ.9 వేలు దిగుబడి వచ్చిందని, అకాల వర్షాలకు ఏరు వచ్చి పంట కొట్టుకుపోతే పట్టించుకునే నాథుడు లేడన్నారు.

గోనెగండ్లలో స్వల్ప ఉద్రిక్తత

గోనెగండ్లలో లోకేష్ పాదయాత్ర సాగుతున్న సమయంలో వైసిపి నాయకులు టిడిపికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. టిడిపి నాయకులు కూడా పోటీగా నినాదాలు చేయడంతో వెంటనే పోలీసులు జోక్యం చేసుకోవడంతో ఉద్రిక్తత సద్దుమనిగింది.

జిల్లా వ్యాప్తంగా ఘనంగా మేడే

- బిజెపి ప్రభుత్వ విధానాలపై నినదించిన కార్మికులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మేడే దినోత్సవం సందర్భంగా కర్నూలు నగరంలో వివిధ ప్రాంతాలలో కార్మికులు ఎర్రజండా లను ఎగర వేశారు. ఈ సందర్భంగా కర్నూలు నగరంలో పాటు జిల్లా వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యాలయంతో వివిధ ప్రాంతాలలో సిఐటియు ఆవిష్కరించిన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పి. నిర్మల, జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయి, సిఐటియు జిల్లా ఆఫీసు దగ్గర సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.ఎస్.రాధాకృష్ణ జెండావిష్కరణ చేశారు. ఎండి.అంజిబాబు వివిధ ప్రాంతాలలో జండాలను ఆవిష్కరించారు. సిఐటియు నగర అ ధ్యక్ష కార్యదర్శులు నర్సింహులు, సాయిబాబా,నగర నాయ కులు టి.రాముడు, ఎం,. గోపాల్, ,వెంకటేశ్వర్లు బి.రాధా క్రిష్ణ,మనోహర్, విజయుడు తదితరులు అక్కడ జరిగిన సభలలో మాట్లాడారు. మేడే విశిష్టతను వివరించారు.

మేడే స్ఫూర్తితో పోరాటం : గౌస్ దేశాయి

సిఐటియు ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్ దేశాయ్, సివిల్ సప్లై రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.కష్ణ, సిఐటియు ఓల్డ్ సిటీ అధ్యక్షులు అబ్దుల్ దేశాయ్, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం.రామాంజనేయులు (విజయ్),సిఐటియు నగర ఆఫీస్ బేరర్స్, నగర నాయకులు ఎం. రాజశేఖర్, రాజగోపాల్, రామకృష్ణ, సోల్మన్ రాజు, మైమూద్, రవి, నాగస్వాములు, షరీఫ్, కుమార్‌లు 10 బందాలుగా ఏర్పడి హమాలి, ఆటో,చిన్న వ్యాపారస్తులు, బిల్డింగ్ వర్కర్స్, హాస్పిటల్ వర్కర్స్, ఇతర అసంఘటిత కార్మిక సంఘాల జెండాలను ఆవిష్కరించారు. గౌస్ దేశాయ్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉండే పెట్టుబడిదారీ వర్గం కార్మికులను మనుషులుగా చూడకుండా 14 గంటల నుండి 18 గంటలు పని చేయించుకునే అతి దుర్మార్గమైన వ్యవస్థ ఉండేదన్నారు. మనుషుల్లాగా చూసే వ్యవస్థ కోసం 1886 అమెరికా దేశం చికాగో నగరం హే మార్కెట్ దగ్గర జరిగిన పోరాటాన్ని అణిచివేయడానికి పెట్టుబడిదారీ పాలకవర్గం కార్మికులపై నిర్దాక్షణంగా కాల్పులు జరిపి, రక్తపాతాన్ని జరిపి ప్రాణాలు తీశారని అన్నారు. ఆ రక్తం నుండి వచ్చిన జెండానే ఎర్రజెండాగా మారి కార్మికుల విప్లవ కెరటం అయిందన్నారు. ఆ పోరాటమే దావానలంగా ప్రపంచవ్యాప్తంగా పాకి పెట్టుబడిదారీ వర్గం మెడలు వంచి 8 గంటల పని విధానాన్ని సాధించిందని తెలిపారు. ఆపోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

కర్నూలు కార్పొరేషన్: మేడే పురస్కరించుకొని మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం వద్ద అరుణ పతాకాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి. గౌస్ దేశాయ్ హాజరై మాట్లాడారు. **23వ వార్డు శ్రీరామ్ నగర్‌లో:** శ్రీరామ్‌నగర్ 23వ వార్డులో సిపిఎం వార్డు నాయకులు ఎస్. అజ్మత్ అధ్యక్షతన మేడే నిర్వహించారు.



కర్నూలు నగరంలో జెండాను ఆవిష్కరిస్తున్న గౌస్‌దేశాయి

తుగ్గలి: మండల కేంద్రమైన తుగ్గలి, మండలం పరిధిలోని జొన్నగిరిలో మేడే వేడుకలు సిపిఎం, సిపిఐ ఘనంగా నిర్వహించాయి. తుగ్గలిలో సిపిఎం నాయకులు భాస్కర్ రెడ్డి, జొన్నగిరిలో సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు జండాలను ఆవిష్కరించారు. **కోడుమూరు**లో సుందరయ్య భవన్‌లో సిపిఎం ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గఫూర్‌మియ్యా అధ్యక్షతన మేడే నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఉమాదేవి జండా ఆవిష్కరణ చేశారు. పాలకుర్తి, కొత్తూరు, గ్రామాల్లో సిఐటియు మండల కార్యదర్శి వీరన్న మేడే జెండాను ఆవిష్కరించారు. కోడుమూరులో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాజు, జిల్లా అధ్యక్షులులక్ష్మన్న, ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ముస్తఫా, ఆవాజ్ కమిటీ మండల కార్యదర్శి మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు హాస్పిటల్ : కార్మికుల హక్కుల సాధనకు పోరాటాలు నిర్వహించాలని సిఐటియు మండల కార్యదర్శి మధు కోరారు. కల్లూరు మండలం లో వివిధ గ్రామాలలో యూనియన్ల ఆధ్వర్యంలో కార్మిక జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జి. రామకృష్ణ మాట్లాడారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు

కర్నూలు కార్పొరేషన్: ఎపి ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్ యూనియన్ సిఐటియు న్యూ సిటీ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 30 అడ్డా లైనా సి.క్యాంప్ సెంటర్, చెక్ పోస్ట్, బిర్లా గేట్, రైల్వే స్టేషన్, సుందరయ్య జంక్షన్, కొత్త బస్టాండ్, బళ్లారి చౌరస్తా, సంతోష్ నగర్, కష్ణానగర్, ఐటిసి, పెట్రోల్ బంక్.ముజఫర్ నగర్, పందిపాడు,ప్రాంతాల్లోని ఆటో అడ్డాల జెండాలు ఎగురవేశారు. సిఐటియు ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె..ప్రభాకర్.ఆటో న్యూ సిటీ ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ హుస్సేన్ వలి, బి రాధాకృష్ణ, నగర ఉపాధ్యక్షులు ఎస్.మాలిక్ బాష, ఎస్.షంషేర్, నబి శిఖామణి ఐ టి సి శ్రీను బి టి ఆర్ నగర్ మాలిక్ భాష ఆనంద్ వెంకట్ ఎల్లప్ప మురళి హాజరై జండా ఆవిష్కరణ చేశారు. అలాగే ప్రముఖ కంటి వైద్యం పనులు డాక్టర్ జయప్రకాష్, ఆటో యూనియన్ సీనియర్ నాయకులు అయ్య స్వామి వై సుధాకర్ ఆటో డ్రైవర్లకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.

వెల్దుర్తి: మండలంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆఫీసు, బజార్ హమాలి యూనియన్ , రామళ్లకోట హమాలీ , మోటార్ వర్కర్స్ యూనియన్, కలుగొట్ల హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జెండాలు ఆవిష్కరించారు. వెల్దుర్తి మండల కేంద్రంలో వైసిపి మండల కన్వీనర్ బొమ్మన రవి రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి జే నాగేశ్వరరావు, కలగొట్ల, రామళ్ళకోటలో సిఐటియు జిల్లా నాయకులు నగేష్, రిటైర్డ్ టీచర్ బుచ్చయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని 134వ మే డే జయంతి శుభాకాంక్షలు కార్మికులకు తెలిపారు.



కర్నూలు సుందరయ్య భవన్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



కర్నూలు జెండా ఎగురవేస్తున్న పిఎస్.రాధాకృష్ణ



మాట్లాడుతున్న నారాయణ

కర్నూలు హాస్పిటల్ : ఓర్వకల్లు మండలంలోని ఓర్వకల్లు (అమాలిఆటో) కేతవరం (సిపిఎం) శకునాల (సిపిఎం) నన్నూరు(హమాలి) ఉయ్యాలవాడ (ఆటో) హుస్సేనాపురం(ఆటో) సోమయాజుల పల్లె (హమాలి) గ్రామలలో అడ్డాల వద్ద సిపిఎం, సిఐటియు జండాలను సిపిఎం మండల కార్యదర్శి బి.నాగన్న సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు జి శ్రీధర్ షాజహాన్ రైతు సంఘం మండల అధ్యక్షులు చంద్రబాబు నాయుడు జెండా ఆవిష్కరణలు నిర్వహించారు.

గూడూరు : గూడూరు మండలంలో మే డే సంబరాలు ఘనంగా జరిగాయి. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి.నారాయణ, సిఐటియు డివిజన్ కార్యదర్శి జె.మోహన్ మాట్లాడారు.

సి బెళగల్ : బస్టాండులో హమాలి నాయకులు ఇబ్రహీం జెండావిష్కరణ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు మోహన్ మాట్లాడారు. మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాడాలని సూచించారు.





కర్నూలు కె. ప్రభాకర్ , తదితరులు , కోడుమూరులో ఉమాదేవి



బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకిరిస్తున్న ఎస్‌పి జి.కృష్ణకాంత్

ఫిర్యాదులను వేగంగా విచారించాలి: ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి , పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పి ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి జి. కృష్ణ కాంత్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందనకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో ఎస్పి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందనకు మొత్తం 93 ఫిర్యాదులు వచ్చాయి. స్పందనకు వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పి హామీ ఇచ్చారు. డిఎస్పి నాగభూషణం , లీగల్ అడ్వైజర్ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

మోడీని గద్దె దింపే వరకు పోరాటం : గౌస్ దేశాయి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

మేడే స్ఫూర్తితో పోరాడి కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని గద్ద దింపే వరకు విశ్రమించరాదని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి కార్మికులకు పిలుపు నిచ్చారు. సోమవారం కర్నూలు సుందరయ్య భవన్‌లో సుందరయ్య జయంతిని పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం సివి జెండాను సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి నిర్మల సిఐటి జెండాను ఆవిష్కరించారు. ఈ సిఐటియు దర్భంగా జరిగిన సభలో సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి రాముడు అధ్యక్షత వహించారు. డి.గౌస్ దేశాయ్ మాట్లాడుతూ ఎనిమిది గంటల పని కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులై సాధించుకున్నదే మేడే అని అన్నారు. మోడీ కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మోడీని గద్దె దింపేవరకు విశ్రమించరాదని అన్నారు. సీనియర్ నాయకులు పి.నిర్మల, ఇ. పుల్లారెడ్డి , ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.అలివేలు ప్రజానాట్యమండి కళాకారులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్మికులు మహిళలు పాల్గొన్నారు.



సుందరయ్యకు నివాళి అర్పిస్తున్న గౌస్‌దేశాయి

1902 కు నేరుగా ఫిర్యాదులు : కలెక్టర్

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన
- స్పందనలో బాధితులనుండి అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : బాధితులు నేరుగా 1902 కు ఫోన్ చేసి తమ ఫిర్యాదులను విన్నవించుకోవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన పేర్కొన్నారు. స్పందనలో వస్తున్న సమస్యలు తిరిగి ఓపెన్ కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్పందనకు మరింత మెరుగైన రూపం జగనన్నకు చెబుదాం కార్యక్రమమని తెలిపారు. అర్జీలను స్వయంగా దరఖాస్తు చేసుకుంటారని, ఈ జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో అర్జీదారుడు సమస్యను 1902 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ముఖ్యమంత్రి కార్యాలయం ఈ కార్యక్రమానికి కనెక్ట్ అయి ఉంటుందని తెలిపారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలోని అన్ని కార్యాలయాల్లో ప్రాజెక్టు మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆ వివరాలను డిఆర్‌ఒకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ లాగిన్‌ను నిరంతరం ఓపెన్ చేసుకుంటూ వచ్చిన అర్జీలను బియోండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించాలన్నారు. జిల్లాకు ఆర్అండ్‌బి సెక్రెటరీ ప్రద్యుమ్నను స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారన్నారు. జిల్లాలో రెండు పర్యాయాలు పర్యటించి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదు చేసిన వ్యక్తికి సంతృప్తి కలిగించేలా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఎక్కువగా రీఓపెన్, రిజెక్టెడ్ అయిన ఫిర్యాదులపై దృష్టి సారించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.



సునయన ఆడిటోరియంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ జి.సృజన

13న నేషనల్ మెగా లోక్ అదాలత్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం చేకూరుతుందని పెండింగులో ఉన్న కేసులను తక్షణమే పరిష్కరించడమే లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్. వెంకటనాగ శ్రీనివాసరావు, ఎస్పి జి.కృష్ణకాంత్ అన్నారు. కర్నూలు రెండవ పట్టణ పోలీసు స్టేషన్ లో సత్వర న్యాయ మేళా కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి. హెచ్. వెంకట నాగ శ్రీనివాస రావు, ఎస్పి. కృష్ణకాంత్ హాజరై వివిధ కేసులలోని కక్షిదారులతో మాట్లాడారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్. వెంకట నాగ శ్రీనివాస రావు మాట్లాడుతూ...సంవత్సరంలో మొత్తం 4 నేషనల్ లోక్ అదాలత్ లు జరుగుతున్నాయన్నారు. అదే విధంగా 3 స్పెషల్ లోక్ అదాలత్ లు పెట్టామన్నారు. మే 13న జరిగే ఈ నేషనల్‌లోక్ అదాలత్ లో ఎలాంటి ఖర్చు లేకుండా కక్షిదారులకు సత్వర న్యాయసేవలందించే లక్ష్యంతో , రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి ఇది ఒక మంచి అవకాశమన్నారు. ఎక్సైజ్ కోర్టులో 6 వేల కేసులు పెండింగ్ లో ఉండి పేరుకు పోయి ఉన్నాయన్నారు. ఒక్కో మేజిస్ట్రేట్ కోర్టులో 3 వేలు, 3500 , 4500 దాకా కేసులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఈ కేసులన్నీ ట్రయల్ కు రావాలంటే ఎన్ని సంవత్సారాలు పడుతుందో ఆలోచించాలన్నారు. చిన్న చిన్న కేసులు పేరుకు పోయి పరిష్కారం కాకుండా కోర్టుకు భారంగా ఉన్నాయన్నారు. కేసులలో రాజీ అయితే కోర్టుకు పని భారం తగ్గుతుందన్నారు. రాజీ మార్గమే రాజ మార్గంగా భావించాలన్నారు. కోర్టులో ఎక్కువ కేసులు పెండింగ్ ఉండడంతో చిన్న చిన్న కేసు లకు కూడా 20 వాయిదాలకు తిరగాల్సి వస్తుందన్నారు. ఎస్పి జి. కృష్ణ కాంత్ మాట్లాడుతూ కేసుల పరిష్కారం లో రాష్ట్రంలోనే కర్నూలు జిల్లాను మొదటి స్థానం లో ఉంచే విధంగా కృషి చేస్తామన్నారు. సైబర్ క్రైమ్ కేసులు. కంపౌడబుల్ కేసులు, ఎక్కువ ప్రాధాన్యత ఉన్న కేసుల పై కూడా ప్రత్యేక దష్టి సారిస్తామన్నారు. డిఎస్పిలు, సిఐలు, ఎస్సైలతో స్పెషల్ టీమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. కౌన్సిలింగ్ సెంటర్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సత్వర న్యాయ మేళా కౌన్సిలింగ్‌కు వచ్చిన వారికి ధన్యవాదాలన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌పి జి.కృష్ణకాంత్, వేదికపై సిహెచ్.శ్రీనివాసరావు



కేట్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

వైఎస్‌ఆర్ టియు ఆధ్వర్యంలో మేడే సంబరాలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కార్మిక దినోత్సవం సందర్భంగా పాతబస్తీ పూల బజారు సర్కిల్ లో కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ నగర మేయర్ బి.వై. రామయ్య వైఎస్ఆర్ టియు ఆటో యూనియన్ కార్మికులతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్, బి.వై రామయ్య మాట్లాడుతూ... కార్మికుల పనితీరును గుర్తు చేశారు. కార్మికుల శ్రమ అమూల్యమైనదన్నారు. ఒక దేశమైనా రాష్ట్రమైనా అభివద్ధి చెందాలంటే కార్మికులే కీలకం అన్నారు. నిరంతరం సమాజ హితమే ధ్యేయంగా శ్రమించే కార్మిక సోదరులందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సంక్షేమం మన ప్రభుత్వ లక్ష్యం అన్ని అన్నారు. అనంతరం కార్మికులతో కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.కార్పొరేటర్లు షాషావలి, షేక్ అహ్మద్, వైసిపి నాయకులు ఖాదర్ బాషా, నవీన్, హకీమ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కేదార్ నాథ్, జిల్లా వక్ఫ్‌బోర్డు మెంబెర్ ఫైరోజ్, వైఎస్ఆర్‌టియు నాయకులు ఆరిఫ్ ఖాన్, ఇందాద్, నవీన్, రాజశేఖర్, ధనుంజయ్ పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ పథకాలు : కాటసాని

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : రాష్ట్రంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కల్లూరు అర్బన్ 41 వార్డ్ 108 వ సచివాలయం పరిధిలో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే వార్డులోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్థానిక వార్డ్ కార్పొరేటర్లు శ్వేతారెడ్డి, సాన శ్రీనివాసులు, దండు లక్ష్మీకాంత్ రెడ్డి, పల్లె శారద, వైజా.బాలచంద్ర రెడ్డి, కల్లూరు జడ్‌పిటిసి ఆల ప్రభాకర్ రెడ్డి, కర్నూలు డిఎబి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, ఆరె కటిక కార్పొరేషన్ డైరెక్టర్ సాగర్, దిశ కమిటీ మెంబర్ రాజు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

మాపై పోటీ చేయగలరా..?

- లోకేష్‌కు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి సవాలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎర్రకోట

తమపై పోటీ చేసి గెలవగలరా అని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి లోకేష్‌కు సవాలు విసిరారు. సోమవారం ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. తనను, తన కుటుంబాన్ని క్యాష్ కేశవరెడ్డి అన్నారని, నిరూపిస్తే రాజకీయం నుంచి తప్పుకుంటామని తెలిపారు. ఎమ్మిగనూరులో వృద్ధాప్యంలో కూడా టికెట్ తెచ్చుకొని పోటీ చేస్తామని, దమ్ముంటే లోకేష్ తనపై పోటీ చేసి గెలువాలనిని సవాలు విసిరారు. ఒకవేళ లోకేష్ గెలిస్తే తమ కుటుంబం మొత్తం రాజకీయాలకు దూరంగా ఉంటామన్నారు. అదే తాము గెలిస్తే లోకేష్ రాజకీయాల నుంచి తప్పుకుంటారా అంటూ ప్రశ్నించారు. టిడిపిని నడిపే పరిస్థితి లోకేష్‌కు లేదని తెలిపారు. రాబోయే రోజుల్లో జూనియర్ ఎన్‌టిఆర్ అభిమానులు, టిడిపి అభిమానులు, లోకేష్‌ను రోడ్డుపై కూర్చోబెట్టి జూనియర్ ఎన్‌టిఆర్‌కు టిడిపి పట్టం కడతారని జోష్యం చెప్పారు. లోకేష్ యువగళం యాత్ర కోసం మాజీ ఎమ్మెల్యే బీవీ.జయనగేశ్వర్ రెడ్డి భూమాఫియా, అక్రమాలు చేస్తున్న వారి దగ్గర డబ్బులు తీసుకొని యాత్ర చేశారని విమర్శించారు. వైసిపి మండల కన్వీనర్ బిఆర్.బసిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ డి.నజీర్ అహ్మద్ పాల్గొన్నారు.

వ్యవస్థపై నమ్మకం కలిగించేలా పని చేయాలి

- సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజాశక్తి - ఆదోని

ప్రజలకు వ్యవస్థ మీద నమ్మకం కలిగించేలా అధికారులు పని చేయాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సూచించారు. సోమవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనలో డివిజన్‌లోని ఆయా ప్రాంతాల ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడారు. గ్రామ స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలు డివిజన్ స్థాయి వరకు వస్తున్నాయన్నారు. మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువులోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పరిపాలన అధికారి గోవింద్ సింగ్, డిఎల్‌పిఒ నూర్జహాన్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, ఆర్‌టిసి డిపో మేనేజర్ రఫీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ చేతన్ ప్రియా, బీసీ వెల్ఫేర్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

'స్పందన దరఖాస్తును పరిష్కరిస్తున్నాం'

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులన్నింటినీ తమ పరిధిలోనే పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని తహశీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందనకు మండల అధికారులంతా హాజరయ్యారు. గుమ్మనూరు గ్రామానికి చెందిన కదిరి మెట్ట మోహన్, చాకిబండ తిమ్మప్ప అన్నదమ్ములకు సంబంధించిన పొలం ఆన్‌లైన్‌లో ఎక్కించాలని, రాజీ ఒప్పందంతో తహశీల్దార్‌ను కోరారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ అవుతున్నట్లు న్యాయవాదులు లక్ష్మీకాంతం, ప్రవీణ్ కుమార్ తహశీల్దార్‌కు వివరించారు. తహశీల్దార్ మాట్లాడుతూ... రాజీమార్గం ద్వారా ఇద్దరు వినతుల మేరకు పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఎంపిడిఒ సుధాకర్ రాజు, ఇఒఆర్‌డి సంజన్న, ఎఒ ఆనంద్, ఎంఇఒ మస్తాన్ రావు, పిఆర్ ఎఇ చోళా రెడ్డి, ఎపిఎం నాగార్జున, సూపర్‌వైజర్ ప్రసూన, హౌసింగ్ భవ్య, ట్రాన్స్‌కో ఎఇ ఉలిగన్న పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్లకు సన్మానం

నందవరం : ఇంటింటికి వెళ్లి 'జగనన్న నీవే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసిన సచివాలయ కన్వీనర్లకు మండలంలోని పంచాయతీ కార్యాలయంలో సోమవారం సన్మానం చేశారు. దాదాపు 9 మంది కన్వీనర్లను శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటరీ వ్యవస్థను, కన్వీనర్లను తీసుకోరావడంతో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. మండల కన్వీనర్ శివా రెడ్డి గౌడ్, ముగతి సర్పంచి విరుపాక్షి రెడ్డి, సచివాలయ కన్వీనర్ చాంద్, వైసిపి నాయకులు రమేశప్ప గౌడ్, మీసాల సంపత్ గౌడ్, చాంద్ తాత, మల్లేష్ పాల్గొన్నారు.

దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

ఆదోని : మృతి చెందిన అమ్మాయి శ్రావణి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయమందించి వైసిపి యువనేత జయ మనోజ్ రెడ్డి, గాయత్రి ఫొటో స్టూడియో వెంకటరమణ ఉదారత చాటుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మండిగిరి మున్సిపల్ కాలనీలో పెంచిలమ్మ జీవనం సాగిస్తున్నారు. తన రెండో కుమార్తెను 15 ఏళ్ల క్రితం కర్నూలులో తమ బంధువుల అబ్బాయికి ఇచ్చి వివాహం చేశారు. పురిటిలో బిడ్డకు జన్మనిచ్చిన ఆ తల్లి మరణించారు. అప్పటి నుండి ఆ చంటి బిడ్డను అమ్మమ్మ నరసమ్మ, పిన్నమ్మలు పెంచారు. ఆ అమ్మాయి పుట్టుకతోనే వికలాంగురాలు, మూర్ఛవ్యాధి ఉండేది. అనారోగ్యం బారిన పడి ఆ అమ్మాయి మృతి చెందడంతో వెంకట రమణ రూ.10 వేలు, వైసిపి యువ నాయకులు జయ మనోజ్ రెడ్డి రూ.5 వేలు అందించారు. వైసిపి కౌన్సిలర్ చిన్న పాల్గొన్నారు.

దేశాన్ని కాపాడుకుందాం...

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశులు

ప్రజాశక్తి - కోసిగి రూరల్

రాబోయే ఎన్నికల్లో మోడీని గద్దె దించి దేశాన్ని కాపాడుకుందామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె.వెంకటేశులు కోరారు. బిజెపి ప్రజా వ్యతిరేక, నియంతృత, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార భేరి ముగింపు సభ సోమవారం కోసిగిలో నిర్వహించారు. ముందుగా వైఎస్‌ఆర్ సర్కిల్ నుంచి ర్యాలీగా బయల్దేరి సిపిఐ కార్యాలయం ముందు సిపిఎం, సిపిఐ నాయకులు వీరేష్, రాజు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులు హాజరయి మాట్లాడారు. మోడీ ప్రభుత్వం రైతులకు, కూలీలకు, కార్మికులకు, ప్రజలకు వ్యతిరేకంగా పరిపాలన సాగిస్తోందని



ప్రచార భేరి సభలో మాట్లాడుతున్న వెంకటేశులు

విమర్శించారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపిందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి రాబోయే కాలంలో మోడీని గద్దె దించాలని కోరారు. సిపిఎం మండల కన్వీనర్ రాముడు, సిపిఐ మండల నాయకులు గోపాల్, సిపిఎం కార్యకర్తలు పెద్దబొంపల్లి హనుమంతు, కడదొడ్డి నాగేంద్ర, చిన్న బొంపల్లి ముక్కరన్న, జంపాపురం ప్రకాష్, శాతనూరు నజీర్, మహాదేవ, ఈరన్న, చింతకుంట ఈరన్న, హనుమంతు, పూజారి శ్రీనివాసులు, మల్లికార్జున, రంగ, హనుమంతు, సిపిఐ నాయకులు నేలకోసిగి రమేష్, నరసింహులు, జుమ్మాలదిన్నె రాజు, జంపాపురం థామస్, ఉలిగయ్య పాల్గొన్నారు.



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ప్రదీప్ రెడ్డి

శేషారావు మృతి పార్టీకి తీరని లోటు

- వైసిపి రాష్ట్ర యువ నాయకులు ప్రదీప్ రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం



వైసిపి మండల సీనియర్ నాయకులు శేషారావు మృతి పార్టీకి తీరని లోటని వైసిపి రాష్ట్ర యువ నాయకులు వై.ప్రదీప్ రెడ్డి తెలిపారు. సోమవారం శేషారావు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన మండలంలోని కుంభాలనూర్ క్యాంపునకు వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 20 ఏళ్ల నుంచి తమ కుటుంబానికి విధేయులుగా ఉండి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారని తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండి నడిపించే వారన్నారు. వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, ఉరుకుంద ట్రస్ట్ బోర్డు చైర్మన్ నాగరాజు గౌడ్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, వైసిపి నాయకులు చెన్నప్ప, రామన్న గౌడ్, మరి గౌడు, బసప్ప గౌడ్, అవతారం, వడ్డే రాముడు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న దివాకర్ రెడ్డి

దేవాలయానికి తిక్కారెడ్డి విరాళం

- సూగూరులో శ్రీరామలింగేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపన

- తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి హాజరు

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని సూగూరు గ్రామంలో వెలసిన రామలింగేశ్వరస్వామి ఆలయ పునరుద్ధరణకు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి రూ.లక్ష విరాళంగా అందజేశారు. సోమవారం రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న తిక్కారెడ్డి తనయుడు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి చేతులమీదుగా గ్రామ పెద్దలకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, ఆలయ పూజారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో పూజారులు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం పూజారులు శాలువా, పూలమాల వేసి ఆశీస్సులు అందజేశారు. టిడిపి జిల్లా కార్యదర్శి చావిడి వెంకటేష్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమర్‌నాథ్ రెడ్డి, సూగూరు భాస్కర్ రెడ్డి, పాండురంగ, ఈరన్న, గోపాల్, కలుదేవకుంట రాగన్న, లక్ష్మారి రామయ్య, వెంకటరాముడు, ఈరన్న గౌడ్, జెట్టి వీరేష్, ఐ టిడిపి అధ్యక్షులు సల్మాన్ రాజు, లక్ష్మారి చిదానంద పాల్గొన్నారు.

జామియా మసీదు ముత్తవల్లిపై చర్యలు తీసుకోండి

- తహశీల్దార్‌కు మసీదు మేటీల వినతి

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళంలోని జామియా మసీదు ముత్తవల్లి మహ్మద్ ధనిష్ అక్రమాలపై విచారించి చర్యలు తీసుకోవాలని మసీదు మేటీలు టైలర్ ఖాదర్ బాషా, హుస్సేన్, ముల్లా ఖాసీం, ముల్లా ఖాదర్‌బాషా, షేక్ అహ్మద్ డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో స్పందనలో తహశీల్దార్ రమేష్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 8 ఏళ్ల నుంచి మసీదు ఆదాయం లెక్కలు ఎవరికీ చూపించకుండా, సొంత పనులకు డబ్బులు ఉపయోగించుకున్నారని తెలిపారు. ముత్తవల్లి తండ్రి మద్యం సేవించి మసీదులో వచ్చి అజా ఇస్తున్నారని చెప్పారు. ఈ విషయాలపై వక్ఫ్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ముత్తవల్లి మహ్మద్ ధనిష్‌ను తొలగించి నూతన కమిటీని ఏర్పాటు చేసి మసీదు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.



తహశీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న మసీదు మేటీలు

ఉరుకుంద ఇఒగా వాణి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - కౌతాళం



జిల్లాలో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రాల్లో ఒకటైన శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి కార్య నిర్వహణ అధికారిగా, సహాయ కమిషనర్‌గా వాణి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గత రెండున్నర నెలల నుంచి ఈమె సెలవుపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. భక్తులకు అందుబాటులో ఉండి, పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా చూస్తామన్నారు. అలాగే పుణ్యక్షేత్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, చైర్మన్ నాగరాజు గౌడ్, పాలక మండలి సభ్యుల సహకారంతో ముందుకు తీసుకెళ్తామన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

- నిర్వాహకులు రేణువర్మ

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని ఎస్‌కెడి కాలనీ 1వ రోడ్డు, జ్యోతిర్మయి కళాశాల ఎదురుగా ఉన్న జనని మల్టీ స్పెషాలిటీ క్లినిక్‌లో ఈనెల 7న నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు రేణువర్మ సోమవారం కోరారు. రాయచూర్ నగరానికి చెందిన ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్, లివర్ స్పెషలిస్టు డాక్టర్ అనిల్ కుమార్ రోగులకు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. గ్యాస్ ట్రబుల్, ఎసిడిటి, ప్యాంక్రియస్, రక్తపు వాంతులు, ఆహారం మింగుడు, అల్కాహలిక్, లివర్ సమస్యలు, జీర్ణకోశ సమస్యలు, పచ్చ కామెర్లు, పిత్త నాళం రాళ్లు, పిత్తాశయం రాళ్లు, హైపటైటిస్ -బి, హైపటైటిస్-సి సంబంధిత వ్యాధిగ్రస్తులు పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. గ్యాస్, కడుపులో మంట, అల్సర్, కాలేయం సమస్యలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 8125544954, 9866768449 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

4న ఎల్లార్తిలో ఉచిత వైద్య శిబిరం

హొళగుంద : మండలంలోని ఎల్లార్తి గ్రామంలో ఎస్ఎస్‌వి మధు హాస్పిటల్ ఆధ్వర్యంలో 4న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు యువ నేత ఎస్‌కె.గిరి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడారు. ఈనెల 4న ఎల్లార్తి గ్రామంలోని సచివాలయంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అన్ని రోగాల సంబంధించి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. మహిళలకు మహిళా వైద్యులు చూస్తారని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంఎల్‌హెచ్‌పి నిరాజ్, మహిళా పోలీసు ధన లక్ష్మి, ఆశావర్కర్స్ మహేశ్వరి, చిట్టెమ్మ, సునీత పాల్గొన్నారు.

వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి రథోత్సవం

దేవనకొండ : మండలంలోని నేలతలమర్రి గ్రామంలో సోమవారం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవాన్ని గ్రామస్తుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. రథోత్సవంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో ఎస్ఐ భూపాలుడు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. వైసిపి, టిడిపి గ్రామ నాయకులు అంపిరెడ్డి, జయరాం, విజయ భాస్కర్ గౌడ్, నాగరాజు గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని రుణాంధ్రగా మార్చిన జగన్

-టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్రాన్ని రుణాంధ్ర ప్రదేశ్‌గా మార్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని టిడిపి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి తెలిపారు. రాష్ట్ర ప్రజలపై రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం మోపారని, జగన్ పాలన ఉంటే మరో 20 ఏళ్లయినా ఈ అప్పులు తీరవని చెప్పారు. సోమవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం, రాష్ట్ర ప్రజలు అప్పుల భారం నుంచి బయటకు రావాలంటే చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయడమే మార్గమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యక్షంగా ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు ఆందోళన చేస్తే అరెస్టు చేస్తామని పోలీసులు బెదిరించడం తగదన్నారు. పోలీసులను పెట్టుకుని జగన్ పాలన చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో చెప్పిన అభ్యర్థికి ఓటు వేయలేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని కుటుంబ సభ్యులను సిఐడి ద్వారా వేధించడం, కేసు పెట్టడం సమంజసం కాదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ల్యాండ్, శాండ్, మైన్, వైన్‌ను జగన్‌తో పాటు ఆ పార్టీ నాయకులు దోచుకుంటున్నారని విమర్శించారు. మద్యం ఆదాయం మొత్తం జగన్ జేబులోకి పోతోందని తెలిపారు. గత నాలుగేళ్లలో రూ.41 వేల కోట్ల ఆదాయం జగన్‌కు చేరిందని చెప్పారు. బటన్ నొక్కి సంక్షేమ పథకాలు ఇస్తానని చెబుతున్న జగన్ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. 6 లక్షల మంది వృద్ధులకు పింఛన్లు తొలగించారని, ఇక సంక్షేమ అభివృద్ధి ఎక్కడ ఉందని ప్రశ్నించారు. నిరుద్యోగులకు ఉద్యోగం ఇవ్వకపోగా భృతి కూడా ఇవ్వలేదన్నారు. కనీసం ప్రజలతో కలవడానికి కూడా వీలు లేకుండా తాడేపల్లి ప్యాలెస్ వద్ద ఎప్పుడూ 144 సెక్షన్ అమలు చేయడం ఏమిటని నిలదీశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు రూ.80 వేల కోట్లు బిల్లు ఇవ్వాలని, వాటిని ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఎప్పుడూ ప్రజలతో మమేకమయ్యే వారని తెలిపారు. సొంత బాబాయిని హత్య చేయించిన రక్త చరిత్ర జగన్ కుటుంబానికి దక్కిందని చెప్పారు. ఈ కేసుల్లో ఎంపీ అవినాష్ రెడ్డి, ముఖ్యమంత్రి జగన్ సతీమణి భారతి రెడ్డి, జగన్ అరెస్ట్ కావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా, ప్రజలకు మేలు జరగాలన్నా 2024 ఎన్నికల్లో టిడిపి విజయం సాధించాలని, మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు జగన్‌ను ఇంటికి పంపడం ఖాయమని చెప్పారు. నాయకులు బుద్ధారెడ్డి, మాజీ కౌన్సిలర్ రంగన్న, వెంకటేష్, శివప్ప, శేషి రెడ్డి, లక్ష్మీనారాయణ, జయరాం, తిమ్మప్ప, సైదుల్లా, ఇంతియాజ్, అయ్యప్ప, మహ్మద్, జగదీష్, సజ్జాద్, మల్లి, వీరేష్, చిట్టి ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భూపాల్ చౌదరి

కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

- సిఐటియు జిల్లా నాయకులు ఆనంద్‌బాబు

- జిల్లావ్యాప్తంగా మేడే వేడుకలు

ప్రజాశక్తి - గోనెగండ్ల

కార్మికులకు అండగా నిలబడాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని సిఐటియు జిల్లా నాయకులు ఎమ్‌డి.ఆనంద్ బాబు, రమిజాబీ విమర్శించారు. సోమవారం గోనెగండ్ల, హెచ్.కైరవాడి గ్రామాల్లో వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. సిఐటియు జిల్లా నాయకురాలు రమిజాబీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సంఘటిత, అసంఘటితరంగ కార్మికులకు అండగా నిలబడి కనీస వేతనం, నిర్దిష్ట పని వేళలు, ఉద్యోగ భద్రతను కల్పించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి హక్కులను కాలరాస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేస్తూ యువతకు ఉపాధి అవకాశాలను దూరం చేస్తున్నాయని మండిపడ్డారు. 137 ఏళ్ల క్రితమే ప్రాణాలొడ్డి సాధించుకున్న కార్మిక హక్కులను నేడు అధికారంలో ఉన్న పాలకులు మరోవారు పాతాళంలో తొక్కే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. అన్ని రంగాల కార్మికులు సంఘటితమై పోరాడి హక్కులను సాధించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు దండు ఖాజా, కెవిపిఎస్ నాయకులు కరుణాకర్, సిఐటియు నాయకులు బతుకన్న, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణ పాల్గొన్నారు. **ఆదోని** పట్టణంలోని 22 ప్రాంతాల్లో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు, సీనియర్ నాయకులు మహానంద రెడ్డి మాట్లాడారు. సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన, పిఎస్.గోపాల్, సహాయ కార్యదర్శి లక్ష్మన్న, ఉపాధ్యక్షులు బి.వెంకటేశులు, నాయకులు ముక్కన్న, ఆర్‌టిసి అజీమ్ ఖాన్, ఆర్‌ఎ.ప్రసాద్, వీరేష్, వెంకటేష్, హనుమంతు, మహేష్, శ్రీనివాసులు, బసవరాజు, మనోహర్, డిసి.ఈరన్న పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని విద్యుత్ భవన్ ముందు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు ఈరన్న, డివిజన్ సెక్రటరీ మల్లికార్జున యూనియన్ జెండాను ఆవిష్కరించారు. యూనియన్ నాయకులు, కౌతాళం లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, సిఐటియు ఆదోని మండల అధ్యక్షులు వీరారెడ్డి ఉన్నారు. **నందవరంలో** సిఐటియు ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా నాయకులు సి.గురు శేఖర్ హాజరయ్యారు. అంగన్వాడీ వర్కర్ పద్మమ్మ జెండాను ఆవిష్కరించారు. అంగన్వాడీ వర్కర్లు అరుణ, భాగ్యమ్మ, నీలావతి, కెవిపిఎస్ జిల్లా నాయకులు రాజు, నాగప్ప, విఆర్‌ఎల సంఘం నాయకులు కోదండ, బజారి, తిమోతి, నాగన్న పాల్గొన్నారు. **దేవనకొండలోని** సిఐటియు కార్యాలయం దగ్గర సిఐటియు నాయకులు జ్యోతి, స్థానిక బస్టాండ్‌లో నాగేష్, ఆటో స్టాండ్ దగ్గర పంచాయతీ వర్కర్స్ నాయకులు జెండాను ఆవిష్కరించారు. సిఐటియు మండల కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో ముందుగా సిఐటియు కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్ మాట్లాడుతూ... మోడీ ప్రభుత్వ హయాంలో కార్మికులపై దాడులు జరుగుతున్నాయని తెలిపారు. మేడే స్ఫూర్తితో మరో స్వాతంత్ర్య పోరాటానికి కార్మిక వర్గం ఐక్యం కావాలని కోరారు. వ్యకాస మండల నాయకులు యూసుఫ్ బాషా, పల్లెదొడ్డి నాగేష్, కార్మికులు నాగేష్, నాగరాజు, కాంతయ్య, గోవిందు, బండ్లయ్య, రాము, రంగన్న, జ్యోతి, మంగమ్మ, ఎర్రమ్మ, గిడ్డయ్య, ఇనాయతుల్లా, గిడ్డయ్య లక్ష్మన్న, బ్రహ్మయ్య పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని శ్రీపద్మశాలి కల్యాణ మండపంలో బి.రాముడు అధ్యక్షతన మేడే ఉత్సవాలు నిర్వహించారు. ముందుగా పట్టణంలోని ఎన్‌టిఆర్ కాలనీ, సోగనూర్ రోడ్డు, శివ సర్కిల్, ఆర్‌టిసి బస్టాండ్, కూరగాయల మార్కెట్, నెహ్రూ రోడ్, కరెంట్ ఆఫీస్, గోనెగండ్ల చౌరస్తా, సుందరయ్య భవన్, తేరు బజార్ కేంద్రాల్లో నాయకులు జెండాలను ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు, వృత్తిసంఘాల జిల్లా నాయకులు గోవిందు, కెవిపిఎస్ జిల్లా నాయకులు దేవసహాయం, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎన్.నాగమణి, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శివలక్ష్మి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సురేష్, నాయకులు లక్ష్మీ నరసయ్య, ఆంథోని, రాజు, అజిత్, నాగరాజు, రాఘవేంద్ర, లక్ష్మన్న, కృష్ణ మాట్లాడారు. అనంతరం మేడే సందర్భంగా జరిగిన ఆటలు, పాటల పోటీలు, వ్యాసరచన, క్యారమ్స్ పోటీల్లో విజేతలకు ప్రముఖ వైద్యులు జి.మాలకొండయ్య బహుమతులను ప్రదానం చేశారు. విజేతలకు సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ద్వారా ప్రశంసా పత్రాలు అందజేశారు. **ఆలూరు** పట్టణంలో వివిధ రంగాల కార్మికులు, నాయకులు ఎర్ర జెండాలతో, డప్పులతో విద్యుత్ సబ్ స్టేషన్, సివిల్ సప్లయిస్ గోడౌన్, గెస్ట్ హౌస్, గోవర్ధన్ టాకీస్‌లో జెండాలు ఎగురవేశారు. చెక్ పోస్ట్ మీదుగా జ్యోతిబసు కార్యాలయ ఆవరణలో జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి కెపి.నారాయణస్వామి మాట్లాడారు. నాయకులు హెచ్.సత్యనారాయణ, ఈశ్వర్‌గౌడ్, ఈరన్న, మైనా, గోవర్ధన్, విఠల్, షేకున్ బీ, రాధమ్మ పాల్గొన్నారు. **పెద్దకడబూరులోని** ఆర్‌టిసి బస్టాండ్, ఆటో స్టాండ్‌లో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా నాయకులు ఉప్పర ఈరన్న అధ్యక్షత వహించారు. సిఐటియు మండల అధ్యక్షులు బొగ్గుల దేవదాసు, సిపిఎం మండల సీనియర్ నాయకులు పరమేష్, సిపిఎం మండల కార్యదర్శి ఈడిగ తిక్కన్న, ఆంజనేయ, ఆటో కార్మికులు ఆంజనేయ, నబీ, రహిమాన్, చిన్న సోమప్ప, డిఎఫ్ఐ తాయప్ప, భవన కార్మికులు ఉప్పర రఘు, రాము, లాజర్, ఖాజా పాల్గొన్నారు. అలాగే చిన్నతుంబలం, కల్లుకుంట, హెచ్.మురవాణి, దొడ్డి మేకల, గంగులపాడు గ్రామాల్లో జెండాను ఆవిష్కరించారు. **హొళగుంద** బస్టాండ్‌లో సిఐటియు మండల కార్యదర్శి సి.నాగరాజు అధ్యక్షతన సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, విఆర్‌ఎల సంఘం మండల అధ్యక్షులు మల్లయ్య, సిపిఎం సీనియర్ నాయకులు కట్టప్పలు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. విఆర్‌ఎల సంఘం నాయకులు సిద్ధలింగ, రైతు సంఘం మండల అధ్యక్షులు రవికుమార్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు గురు ప్రసాద్, హమాలీలు వన్నూరు ఉలిగయ్య, నాగప్ప, సమతగేరి హమాలీ రామాంజి, నగేష్ పాల్గొన్నారు. **కోసిగి (రూరల్)**లోని బీరప్ప స్వామి దేవాలయం నుంచి వందలాదిమంది కార్మికులు ర్యాలీగా బయల్దేరి బస్టాండ్, వాల్మీకి సర్కిల్‌లో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు వెంకటేశ్వర్లు, రాముడు, వీరేష్ మాట్లాడారు. నాయకులు హెప్సిబా రాణి, లూషమ్మ, సుజాత, వెంకటమ్మ, ఈరన్న, వీరారెడ్డి, రంగ, హనుమంతు, వీరేష్, శాంతా రాజు, పురుషోత్తం, నాగేంద్ర, హనుమంతు, ముక్కరన్న, ప్రకాష్, పూజారి శ్రీనివాసులు, మల్లికార్జున, శాతనూరు నజీర్, మహాదేవ, ఈరన్న, చింతకుంట హనుమంతు, ఈరన్న, రాజు పాల్గొన్నారు. **మంత్రాలయంలోని** రామచంద్ర సర్కిల్‌లో జెండాను ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా కోశాధికారి పి.నాగరాజు నాగరాజు, మండల కార్యదర్శి హెచ్.జయరాజు, సిఐటియు నాయకులు టి.ప్రాణేష్, ఆంధ్రయ్య, కెవిపిఎస్ నాయకులు బి.అనిల్, అంగన్వాడీ కార్మికులు విశాలాక్షి, ఆశా కార్మికులు పుష్ప, పంచాయతీ కార్మికులు ప్రకాశం, ప్రసంగి, భీమన్న, మారెప్ప పాల్గొన్నారు. **కౌతాళంలో** మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు మల్లయ్య, గ్రామ సేవకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ప్రహ్లాద, ఈరన్న, గిరప్ప, వలీ, వీరేష్, సిపిఐ ఎంఎల్ నాయకులు జగదీష్, నాగేంద్ర, సిపిఐ నాయకులు వీరన్న వేర్వేరుగా జెండాలను ఎగురవేశారు. **ఆస్పరిలోని** సుందరయ్య భవనం, ఆలూరు రోడ్డు ఆటో స్టాండ్ వద్ద సిపిఎం సీనియర్ నాయకులు చిన్న సుంకన్న జెండాను ఆవిష్కరించారు. మండలంలోని చిగిలి గ్రామంలో సిపిఎం నాయకులు బి.బాలకృష్ణ జెండాను ఆవిష్కరించారు. సిపిఎం నాయకులు రంగస్వామి, మండల కమిటీ సభ్యులు మధు రెడ్డి, ఇబ్రహీం, చిగిలి శాఖ కార్యదర్శి తిప్పన్న, చిన్న మల్లేష్, రామకృష్ణ, ప్రకాష్, బద్రి ఈరన్న, రామాంజనేయ, లక్ష్మణ, ఆటో యూనియన్ నాయకులు బాష పాల్గొన్నారు.



గోనెగండ్లలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



ఆదోనిలో జెండాను ఆవిష్కరిస్తున్న అంజిబాబు



నందవరంలో మాట్లాడుతున్న గురుశేఖర్



ఎమ్మిగనూరులో బహుమతులు అందిస్తున్న డాక్టర్ మాలకొండయ్య



ఆదోని విద్యుత్ భవనం ముందు జెండాను ఆవిష్కరిస్తున్న ఈరన్న

IN THE COURT OF THE IIND ADDITIONAL DISTRICT JUDGE, KURNOOL AT ADONI

A.S.No. 09 OF 2021

BETWEEN :

B Kalinga .... Appellant

AND

Arnalli Zainab Bee and others ...Respondents

NOTICE

To:

Chand Bee W/o Kowthalam Hazrath Ali, D/o A. Ibrahim Sab, Muslim, aged about 28 Years, R/o Pedda Tumbalam Village, Adoni Mandal. (R-12)

Whereas the above named Appellant has filed above Appeal against You. The Hon'ble Court was pleased summon you by way of paper publication. Therefore You are hereby directed to appear before this Hon'ble Court on 14/06/2023 at 10:30 AM either in person or through your Advocate and file your objections if any, failing which the matter will be decided in your absence.

L K JEEVAN SINGH
B.E., LL.B
Advocate for Appellant

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి కోర్టు :
కర్నూలు ఆట్ ఆదోని
A.S.No.45/2019

Between:
కంసాలి రఘురాముడు మరియు ఇతరులు.
...పిటీషనర్స్

V/s.

కంసాలి పార్వతమ్మ మరియు ఇతరులు.
...రెస్పాండెంట్స్

రెస్పాండెంట్స్ నెం. 5, 6, 7 (ప్రతివాదులు) కు నోటీసు

To

1. భాగ్యమ్మ W/o లేట్ ధనుంజయ (R5)
2. సువర్ణ D/o లేట్ ధనుంజయ (R6)
3. శివశంకర్ S/O లేట్ ధనుంజయ (R7)

R/o ఎల్లార్తి గ్రామము, హొళగుంద మండలం, కర్నూలు జిల్లా.

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా, పై తెలిపిన పిటీషనర్స్ వారు రెస్పాండెంట్స్ అయిన R5, R6 & R7 మీపై పై తెలిపిన కోర్టులో అప్పీల్ సూట్/పిటీషన్ దాఖలు చేసినారు. కావున, కోర్టువారి ఉత్తర్వుల మేరకు రెస్పాండెంట్స్ R5, R6 & R7 మీకు కోర్టు నుండి నోటీసులు పంపిననూ తీసుకోనందున, మీకు ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా మీరు తేది: 18-05-2023 ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు ఖుద్దుగాని లేదా ప్లీడరు ద్వారాగాని హాజరై మీ తరపున ఏమైన ఆక్షేపణలు వున్నయెడల తెలియజేయ వచ్చును, లేనియెడల పై కోర్టు వారు కేసును పిటీషనర్స్ పరంగా తీర్మానం చేయుదురు.

// కోర్టు వారి ఆర్డరు మేరకు //

వాయిదా తేది : 18-05-2023

శ్రీ బి. హరిసర్వోత్తమ రెడ్డి,

రాజకీయ ప్రాధాన్యతతోనే రాజ్యాధికారం

- బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

బీసీలకు రాజ్యాధికారం రాజకీయ ప్రాధాన్యతతోనే సాధ్యమని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బోయ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాల్మీకి దస్తగిరి నాయుడు తెలిపారు. సోమవారం పట్టణంలోని హోటల్ భీమాస్ ఫంక్షన్ హాలులో దస్తగిరి నాయకుడు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలూ ఒక ఎంపీ, మూడు ఎమ్మెల్యే స్థానాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోసిగి బహిరంగ సభలో బీసీలకు సముచిత స్థానం కల్పించకపోవడం వల్లే అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొందని తెలిపారు. తాలూకా అధ్యక్షులు మరియాని చెన్న బసప్ప, గౌరవ సలహాలు దేవి శెట్టి ప్రకాష్, ధణాపురం శేషన్న, పట్టణ అధ్యక్షులు డాక్టర్ వీరేష్, బి.రాముడు, కాపటి వీరభద్ర పాల్గొన్నారు.

లోకేష్ దృష్టికి సమస్యలు

ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరులో యువగళం పాదయాత్రకు వచ్చిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు అజిత్ సోమవారం విద్యారంగ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడారు. నియోజకవర్గంలో సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో పరిస్థితి దుర్భరంగా ఉందని, మౌలిక వసతుల్లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పెరిగిన ఖర్చుల దృష్ట్యా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కోరారు. ఎమ్మిగనూరులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు లేక ఎమ్మిగనూరు, పరిసర గ్రామాల విద్యార్థులు డిగ్రీ వరకే చదివి ఆపేస్తున్నారని తెలిపారు.





కార్డుదారులకు కిలో జొన్నలు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

తెల్ల రేషన్ కార్డుదారులందరికీ

ఉచితంగా కిలో జొన్నలు పంపిణీ

- ప్రారంభించిన జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలోని తెల్ల రేషన్ కార్డుదారులందరికీ కేజీ జొన్నలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ తెలిపారు. సోమవారం నంద్యాల పట్టణంలోని 29వ వార్డు సాధిక్ నగర్‌లో బియ్యం కార్డుదారులకు ఉచితంగా కిలో జొన్నలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జెసి నిశాంతి.టి, ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హాబీబుల్లాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎండియూ వాహనాల ద్వారా జిల్లాలోని 5,33,000 తెల్ల రేషన్ కార్డుదారులందరికీ కిలో జొన్నలు చొప్పున ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా నంద్యాల జిల్లాలో పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. జెసి మాట్లాడుతూ 2023 సంవత్సరాన్ని ప్రభుత్వం అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో పౌర సరఫరాల సంస్థ నుంచి జిల్లాలో 2022-23లో 2859.150 మెట్రిక్ టన్నుల జొన్నలను జిల్లా రైతుల నుంచి నేరుగా సేకరించామన్నారు. ఇందుకు రూ.8.55 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేశామన్నారు. బలవర్ధక ఆహార పదార్థమైన జొన్నలను ప్రతి ఒక్కరు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. భవిష్యత్తులో చిరుధాన్యాల పంపిణీకి చర్యలు తీసుకుంటా మన్నారు. **ఆళ్లగడ్డ :** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు కేజీ బియ్యం బదులు కేజీ జొన్నలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే బ్రిజేంద్రరెడ్డి తెలిపారు. పట్టణంలోని నాలుగో వార్డ్ పుల్లారెడ్డి వీధిలో ఎమ్మెల్యే బ్రిజేంద్రారెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తహశీల్దార్ హరినాధరావు, ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపవరం నర్సింహా రెడ్డి, వైసిపి నాయకులు సింగం వెంకటేశ్వర రెడ్డి, శివ నాగేశ్వర రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు రమేష్ గౌడ్, గంగుల రామిరెడ్డి, ఇంజెడు గజ్జల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారునికి జొన్నలు అందజేస్తున్న ఎమ్మెల్యే గంగుల

మేడే స్ఫూర్తితో ఉద్యమం

- హక్కుల పరిరక్షణకు పోరాడాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా మేడే - రెపరెపలాడిన ఎర్రజెండా



సిపిఎం కార్యాలయం వద్ద ఎర్రజెండాను ఎగురవేస్తున్న జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎంతో కష్టపడి సాధించుకున్న కార్మిక హక్కులను కాపాడుకోవడానికి మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ తెలిపారు. సోమవారం నంద్యాల జిల్లా వ్యాప్తంగా 137వ మేడే దినోత్సవం జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఎర్ర జెండాలను సిపిఎం, సిఐటియు నాయకులు ఆవిష్కరించారు. నంద్యాలలోని సిపిఎం కార్యాలయం వద్ద ఎర్ర జెండాను సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 8 పని గంటల కోసం ఆనాటి కార్మిక వర్గం చికాగో నగరంలో వీరోచిత పోరాటం చేసి హక్కులు సాధించుకున్నారని తెలిపారు. ఆ స్ఫూర్తితోనే ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం మే డేను హక్కులదినంగా జరుపుకుంటుందని చెప్పారు. నేడు దేశంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులు ఆదాని, అంబానీలకు కట్టబెడుతుందని విమర్శించారు. మోడీ పాలనలో ప్రజలు సంతృప్తికరంగా లేరన్నారు. పెట్రోల్, డిజల్, వంట గ్యాస్ ధరలు పెంచడమే కాక నిత్యావసర ధరలను విపరీతంగా పెంచి పేద, మధ్యతరగతి వర్గాల నడ్డి విరుస్తున్నారని చెప్పారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ దేశ సమైక్యతను, సమగ్రతను దెబ్బతీస్తున్నారని అన్నారు. పాఠ్యపుస్తకాలో భావితరాలకు అందించాల్సిన చరిత్రను మార్చుతూ మతోన్మాద భావాలను చొప్పించేలా బిజెపి పాలనలో సంఘ్ పరివార్ శక్తులు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. మేడే స్ఫూర్తితో పాలకుల విధానాలపై ఉద్యమిద్దామని ప్రజలకు, కార్మికులను కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.నాగరాజు మాట్లాడుతూ వంద ఏళ్ల కిందట సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాయడమే కాక, కార్మిక చట్టాలను కుదించి వారికి రక్షణ లేకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. **(మిగతా 6వ పేజీలో..)**



నంద్యాల పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక ప్రదర్శన

మైనింగ్ కార్యాలయం ప్రారంభం



మైనింగ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని క్రాంతి నగర్‌లో భూగర్భ గనుల శాఖ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుండి జిల్లా మైనింగ్ కార్యాలయం గనుల లీజుదారులకు అందుబాటులో ఉంటుందని చెప్పారు. బనగానపల్లె, బేతెంచెర్ల, ప్యాపిలి, డోన్ మండలాలు మినహా మిగిలిన అన్ని మండలాల గనుల లీజుదారులందరూ జిల్లా మైనింగ్ కార్యాలయం నుండే అనుమతులు పొందాల్సి ఉంటుందని తెలిపారు. మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో నంద్యాల జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కర్నూలు భూగర్భ గనుల శాఖ డిడి రాజశేఖర్, నంద్యాల జిల్లా మైనింగ్ అధికారి రామచంద్ర, విజిలెన్స్ రాయల్టీ ఇన్స్పెక్టర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో రైతన్న అతలాకుతలం

- రుద్రవరం, చాగలమర్రి మండలాల్లో కురిసిన వర్షం
- వందలాది ఎకరాల్లో దెబ్బతిన్న వరి పంట

ప్రజాశక్తి - రుద్రవరం

ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలు రైతులను నట్టేట ముంచుతున్నాయి. రుద్రవరం మండలంలో రబీ సీజన్లో రైతులు వేలాది ఎకరాల్లో వరి, మొక్కజొన్న, మినుము పంటలను సాగు చేశారు. ముందుగా కొందరు రైతులు సాగు చేసిన పంటలను కోత కోసి ధాన్యం ఇళ్లకు చేర్చుకొని విక్రయించుకున్నారు. ఆలస్యంగా పంటలు సాగు చేసిన రైతులు మాత్రం తీవ్రంగా పంటలను నష్టపోతున్నారు. చిన్న కంబలూరు, పెద్ద కంబలూరు, అప్పనపల్లి, డి కొట్టాల, బి.నాగిరెడ్డిపల్లి, రుద్రవరం, కొండమాయపల్లి, ఆర్.నాగులవరం, టి.లింగందిన్నె తదితర గ్రామాల్లో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాలకు వరి పంట పూర్తిగా నేలకొరిగింది. అలాగే కొందరు రైతులు వరి పంటను ఆరబెట్టుకుంటూ ఉండగా వర్షం కురవడంతో పూర్తిగా తడిసిపోయి పంట దెబ్బతినింది. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంట సాగు చేసి చివరకు చేతికందే సమయంలో ఇలా అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి వ్యాపారులు ముందుకు రాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దెబ్బతిన్న పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించి నష్టపరిహారం అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు. **చాగలమర్రి :** చాగలమర్రి మండలంలో ఆదివారం అర్ధరాత్రి నుండి సోమవారం తెల్లవారుఝాము వరకు ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. మండల వ్యాప్తంగా 8.67 సెంటీమీటర్ల వర్షం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. చాగలమర్రి పట్టణంలో పలు కాలనీలు జలమయం అయ్యాయి. వర్షం నీరు రహదారిలపై భారీగా ప్రవహించింది. అలాగే మండలంలోని శెట్టివీడు, చింతలచెరువు, పెద్దవంగలి, చిన్నవంగలి తదితర గ్రామాలలో కళ్ళాలో ఉంచిన పసుపు, మొక్కజొన్న, వరి, కొర్రలు ధాన్యం తడిసి ముద్ద అయ్యాయి. దీంతో భారీగా నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



రుద్రవరం మండలంలో నెలకొరిగిన వరి పంట



చాగలమర్రి మండలంలో తడిసిన ధాన్యాన్ని ఆరబోస్తున్న రైతులు



చాగలమర్రిలో పూర్తిగా తడిచిన పసుపు పంట



శంకరయ్యను సన్మానిస్తున్న కార్మికశాఖ అధికారులు

కార్మిక నాయకులకు సన్మానం

ప్రజాశక్తి - నంద్యాల

పట్టణంలోని స్థానిక శోభ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ ఆధ్వర్యంలో డిసిఎల్ అధ్యక్షతన అంతర్జాతీయ మేడే వేడుకలను సోమవారం నిర్వహించారు. అనంతరం డిసిఎల్ మాట్లాడుతూ కార్మిక హక్కులు, వారి బాధ్యతలు, బెనిఫిట్స్ తదితర అంశాలు వివరించారు. అనంతరం సిఐటియుగా 40 సంవత్సరాలుగా కార్మికుల కోసం పని చేసిన బి.శంకరయ్య, కార్యదర్శి కెఎండి గౌస్, ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం.శంకర్‌లను సన్మానించారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మయ్య, కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ క్లాత్ మర్చంట్ అసోసియేషన్, చందన బ్రదర్స్, ప్రభుత్వ, ప్రైవేటు అసోసియేషన్ల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ డిఎస్‌పిగా వెంకటరామయ్య బాధ్యతలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ డిఎస్పీగా వెంకటరామయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న సుధాకర్ రెడ్డి తిరుపతి స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. కర్నూలు దిశా ఎస్డిపిఓ వెంకట రామయ్యను ఉన్నతాధికారులు ఆళ్లగడ్డకు బదిలీ చేశారు. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు పుష్పగుచ్ఛం అందజేశారు. అంతకుముందు ఆయన అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలను ఉపేక్షించేది లేదన్నారు. రానున్న ఎన్నికల దృష్ట్యా సమస్యాత్మక గ్రామాలలో గట్టి నిఘా ఉంచుతామన్నారు.



అహోబిలేశుని సన్నిధిలో డిఎస్‌పి వెంకటరామయ్య

జగన్ అవినీతి, నేర రాక్షసుడు : టిడిపి



బనగానపల్లె : జగన్ తలల బొమ్మను చూపుతున్న నాయకులు

ప్రజాశక్తి - బనగానపల్లె

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అవినీతి, నేర రాక్షసుడని టిడిపి వాణిజ్య విభాగం నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, తెలుగు యువత నాయకులు కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డిలు విమర్శించారు. సోమవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు 'జగనాసుర అవినీతి, నేర రాక్షసుడు చరిత్ర'పై సిఎం పది తలలతో ఉన్న బొమ్మను మీడియాకు చూపుతూ, ఒక్కొక్క అంశాన్ని చదువుతూ, వాటి ద్వారా ప్రజలను పట్టి పీడిస్తున్న అంశాను తొలగిస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసిపిని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ సర్పంచ్ బురానుద్దీన్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, ముస్లిం మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాయలసీమ సలాం, యాగంటిపల్లె ఉపసర్పంచి బండి మౌళేశ్వర రెడ్డి, వాణిజ్య విభాగం నియోజకవర్గ అధ్యక్షులు ఆర్‌సి నాగిరెడ్డి, మండల ట్రెజరర్ ఖాదర్ భాషా, నాయకులు టిప్ టాప్ కలాం, లాయర్ నాగేంద్ర రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, అల్తా హుస్సేన్ హామ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** జగన్ పాలన రాక్షస పాలన అని టిడిపి నాయకులు విమర్శించారు. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు సోమవారం ఆమె కార్యాలయంలో జగన్ అవినీతి నేర రాక్షసుడు అంటూ జగన్ అవినీతిపై పది తలల ఫోటోలకు సంబంధించిన బ్యానర్ను ప్రదర్శించారు. జగన్ చేసిన అవినీతిని చూపిస్తూ ఒక్కొక్క అవినీతికి ఒక తలను చించుతూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష, టిడిపి నాయకులు చింతకుంట రామశేఖర్ రెడ్డి, ఇటిక్యాల శేఖర్ రెడ్డి, నాగంజి, సంజీవ, శ్రీను, దానం

ఆళ్లగడ్డ : జగన్ అవినీతిపై బ్యానర్ను ప్రదర్శిస్తున్న నాయకులు



స్పందన అర్జీదారులకు ఉచిత భోజనం

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్: నంద్యాల కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి అర్జీలు అందజేయడానికి సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన వారికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత భోజన శిబిరాన్ని రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చాలా మంచి కార్యక్రమమని అభినందించారు. దాదాపు 150 మంది అర్జిదారులకు ఆహారం పంపిణీ చేశారు. రెడ్ క్రాస్ సంస్థకు అన్ని విధాల సహకరిస్తామని తెలిపారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ప్రతి వారం కొనసాగిస్తామని చెప్పారు. ఈ వారం సంజామల మండల సర్వేయర్ శివ నాగరాజు, కంటినెంటల్ హాస్పిటల్ పిఆర్‌ఒ రాజు, మాస్టర్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హలీమా తదితరులు సహకరించారన్నారు. భవిష్యత్తులో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రజలకు వేసవి నుండి ఉపశమనం కలగడానికి మజ్జిగ పంపిణీ కేంద్రాలు, అలాగే వడగాలులపై అవగాహన కార్యక్రమాలు కూడా చేపడతామన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ సుబ్బారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఆర్.మారుతి కుమార్, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ బాష, సీనియర్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, డిఎఫ్ఒ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత భోజనం శిబిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్



విద్యుదాఘాతంతో పాడి గేదెలు, ఆవు మృతి

ప్రజాశక్తి - మహానంది : విద్యుదాఘాతంతో మూడు పాడి గేదెలు, ఒక ఆవు మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు... మహానంది మండలం సీతారామాపురం గ్రామానికి చెందిన నీరుకట్టు వెంకటరాముడి మూడు పాడి గేదెలు, ఒక ఆవు గ్రామ సమీపంలోని మహేశ్వరమ్మ పొలంలో మేత మేస్తుండగా గత రాత్రి వీచిన గాలివానకు విద్యుత్ స్తంభం విరిగిపడి తీగలు నేలపై పడ్డాయి. తీగలను గమనించకుండా గేదెలు, ఆవు అటుగా వెళ్లడంతో షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాయి. కళ్లముందే పశువులు చనిపోవడంతో బాధితుడు బోరున విలపించాడు. గేదెల విలువ సుమారు రూ.2 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. పాడి ఆధారంగా జీవనం కొనసాగిస్తున్న తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

క్రీడలతో మానసిక ఉల్లాసం : జెడ్పిటిసి



చదరంగ పోటీలను ప్రారంభిస్తున్న చల్లా శ్రీలక్ష్మి

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

క్రీడలతో మానసిక వికాసం పెంపొందడంతో పాటు జ్ఞాపకశక్తి మరింత పెరుగుతుందని అవుకు జెడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి తెలిపారు. సోమవారం పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో ఐకాన్ చెస్ అకాడమీ సమ్మర్ చెస్ క్యాంపును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదరంగం క్రీడ మేధాశక్తిని పెంచుతుందన్నారు. సమ్మర్ క్యాంపు కోయిలకుంట్లలో పెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. పట్టణ, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ సర్పంచి సూర్యనారాయణ రెడ్డి, ఎన్జీవోస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణారెడ్డి, కాంట్రాక్టర్ చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి, అడ్వకేట్ లీగల్ సెల్ మండల కన్వీనర్ సుధాకర్, ఆదర్శ హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులు యాదవ్, ఎస్టి సెల్ స్టేట్ సెక్రటరీ శ్రీనివాసులు నాయక్, కోచ్ రవి నాయక్, చీఫ్ కోచ్ ఇమామ్ హుస్సేన్ పాల్గొన్నారు.



తెగిన వేళ్లను అతికించిన దృశ్యం

శాంతిరాం సూపర్ స్పెషాలిటీలో రీప్లాంటేషన్ సర్జరీ విజయవంతం

- నంద్యాల జిల్లాలో మొట్టమొదటి సారిగా చికిత్స
- తెగిన వేలును అతికించిన వైద్యులు

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

మెట్రోపాలిటిన్ నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండే రీప్లాంటేషన్ పర్జరీని నంద్యాలలోని శాంతారామ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విజయవంతంగా నిర్వహించినట్లు ఆస్పత్రి యాజమాన్యం సోమవారం తెలిపింది. వివరాలు.. నంద్యాల పట్టణంలో నివసించే బైక్ మెకానిక్ బైక్ రిపేర్ చేస్తుండగా ఎడమ చేతి బొటనవేలు చైన్‌లో చిక్కుకుని పూర్తిగా తెగిపోయింది. ఆ వేలిని భద్రపరచి, ఘటన జరిగిన గంటలో ఆస్పత్రికి వచ్చారు. వెంటనే ఆస్పత్రిలోని ప్లాస్టిక్ సర్జరీ నిపుణులు, డాక్టర్ శ్రీహర్ష మైక్రోవాస్క్యులర్ సర్జరీ విధానంతో బొటనవేలిని అదే స్థానంలో అమర్చారు. దాదాపు 10 గంటల పాటు శస్త్రచికిత్స చేశారు. ఆ వ్యక్తిని సకాలంలో ఆస్పత్రికి తీసుకురావడంతో రీప్లాంటేషన్ సర్జరీతో తిరిగి బొటనవేలిని యథాస్థానంలో అమర్చినట్టు ఆపరేషన్ నిర్వహించిన డాక్టర్ శ్రీ హర్ష తెలిపారు. ఇలాంటి రీప్లాంటేషన్ సర్జరీ నంద్యాల జిల్లాలో ఇదే మొట్టమొదటి సారి అన్నారు. అధునాతన శస్త్రచికిత్స చేయడానికి సౌకర్యాలు ఆసుపత్రి యాజమాన్యంతో పాటు అనస్థీషియా, ఒటి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాదవశాత్తు శరీరంలోని ఏ భాగమైనా తెగి వేరైనపుడు ఆ వ్యక్తితో పాటు తెగిన భాగాన్ని భద్రపరిచి ఆరు నుండి ఎనిమిది గంటలలోపు ఆస్పత్రికి తీసుకువస్తే మైక్రోవాస్క్యులర్ సర్జరీ విధానంతో రీప్లాంటేషన్ చేయవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం పేషంట్ బొటన వేలుకు సక్రమంగా రక్త ప్రసరణ అందుతుందని, సాధారణ వేలులా పని చేస్తుందని తెలిపారు.

పెన్షనర్లకు ఈ-కెవైసి తప్పనిసరి

- జిల్లా ఖజానా శాఖ అధికారి లక్ష్మీదేవి

ప్రజాశక్తి నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఈ వారంలోగా ఈ-కెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా ఖజానా శాఖ అధికారి లక్ష్మి దేవి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెన్షనర్లకు ప్రభుత్వం నుండి లభించే సేవలు అందుకోవడానికి, తెలుసుకోవడానికి ఈ-కెవైసి చేయించుకోవాలని తెలిపారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

వైసిపి ఇంటికి పోవడం ఖాయం

- మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - ఆత్మకూర్

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో ఇంటికి పోవడం ఖాయమని శ్రీశైల నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు ఆత్మకూరు పట్టణంలోని వెంకటేశ్వర స్వామి కళ్యాణమండపంలో వెలుగోడు, బండి ఆత్మకూరు, మహానంది, ఆత్మకూరు మండలాలు చెందిన టిడిపి మండల బూత్ కన్వీనర్లు యూనిటీ ఇన్చార్జిలో క్లస్టర్లు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ బలోపేతం కోసం పని చేయాలన్నారు. శ్రీశైలం నియోజవర్గ ప్రస్తుత ఎమ్మెల్యే అభివృద్ధిపై సంవత్సరం కిందట సవాలు విసిరితే నేటికీ స్పందించడం లేదన్నారు. నియోజకవర్గంలో వైసిపి సీటు గల్లంతు అవుతున్నదని పీకే టీం రిపోర్ట్ ఇప్పటికే ఇచ్చిందని అన్నారు. నారా లోకేష్ పాదయాత్ర శ్రీశైలం నియోజకవర్గంలో పదో తేదీ తర్వాత ఉండవచ్చునని ఆయన అన్నారు. అంతకు ముందు పార్టీ కార్యాలయం వద్ద పది తలల జగనాస్తుర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



ఉచిత శిక్షణను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల.రాజేష్

షెటిల్ బ్యాడ్మింటన్ ఉచిత కోచింగ్ ప్రారంభం

ప్రజాశక్తి-డోన్

షెటిల్ బ్యాడ్మింటన్ ఉచిత సమ్మర్ కోచింగ్‌ను సోమవారం డోన్ పట్టణంలోని బుగ్గన శేషారెడ్డి ఇండోర్ స్టేడియంలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ శిక్షణ శిబిరం 40 రోజులపాటు ఉంటుందని, ప్రతిభ చూపిన వారికి ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి భవిష్యత్తులో వివిధ స్థాయిలో జరిగే పోటీలకు తయారు చేస్తామని పేర్కొన్నారు. కోచ్ నాగేంద్ర ఆధ్వర్యంలో శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కృషితో ఇండోర్ స్టేడియంను ఏర్పాటు చేసుకున్నామని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ మంత్రి పిఏలు ఉమామహేశ్వర్ రెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి,ఎంపిపి రేగటి రాజశేఖర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ లు కొట్రికె. హరికిషన్, ఎస్ఎండి జాకీర్ హుస్సేన్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్,సీనియర్ న్యాయవాది నాగభూషణంరెడ్డి, డాక్టర్ బాలచంద్రారెడ్డి, కౌన్సిలర్ మల్లికార్జున్ రెడ్డి, టౌన్ సచివాలయాల కన్వీనర్ కురుకుంద హరి, టౌన్ యూత్ ప్రెసిడెంట్ ఆర్.ఇ.రాజవర్ధన్,క్లబ్ కమిటీ ప్రెసిడెంట్ వెంకట రామ్,సెక్రటరీ ఎస్.జహీర్, ట్రెజరర్ ప్రేమ్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ లు సుమన్, కరుణాకర్,సీనియర్ ప్లేయర్ రామకృష్ణ,అనూప్ కుమార్,సురేష్, రంగారెడ్డి, మదన్, నాయక్, జానకిరామ్,కుమార్,సప్తశైల సతీష్,అలా.సాయి క్వాలిటీ అబ్దుల్లా,డాక్యుమెంట్ రైటర్ జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

మాజీ ఎంపిటిసి మృతికి ఎమ్మెల్యే సంతాపం

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని ముత్యాలపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి కానాల మహబూబ్‌బాష అలియాస్ కుంటి పుల్లారెడ్డి (70) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి గ్రామా నికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబీకులకు తమ సంతాపం తెలియజేసారు. మృతుడి కుటుంబానికి సహాయ,సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.సంతాపం తెలిపిన వారిలో వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బాబులాల్,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,ఎంపిటిసి పత్తినారాయణ,వైసిపి నాయకులు తోడేండ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య,సాగునీటి సంఘం అధ్యక్షుడు శేషురమేష్, వెంకటరమణ,పగిడాలబాబు, రహ మాన్,దస్తగిరి, చాంద్‌బాష, చిన్నమాబు,శేషయ్య,లూకా ప్రసాద్ తదితరులు ఉన్నారు.



యువగళం పాదయాత్రలో నారా లోకేష్ తో కలిసి నడుస్తున్న రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్

నాలుగేళ్లలో జగన్ ప్రజలకు చేసింది శూన్యం

- టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నాలుగేళ్ల పాలనలో జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి ప్రజలకు చేసింది శూన్యమని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ అన్నారు. 86వ రోజు ఎమ్మిగనూరు నియోజవర్గం యువగళం పాదయాత్రలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో కలిసి మౌలానా ముస్తాక్ అహ్మద్ యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌలానా మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలయినా రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల 50 వేల పోస్టులు ఖాళీగా ఉంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం వచ్చి నాలుగు సంవత్సరాలకి 10 వేల పోస్టులు విడుదల చేసి నిరుద్యోగులను నట్టేట ముంచారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ శాఖల్లో ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలందరూ పోవాలి జగన్, కావాలి చంద్రబాబు అని కోరుకుంటున్నారని తెలిపారు.

శ్రీశైల క్షేత్రంలో భక్తుల రద్దీ

ప్రజాశక్తి - శ్రీశైలం



భక్తులు క్యూలో ఉన్న దృశ్యం

శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వాళ్లను దర్శించుకునేందుకు భక్తుల రద్దీ సోమవారం నాడు బాగా పెరిగింది. ఆదివారము, సోమవారము సెలవులు, ఇంటర్మీడియట్ ఫలితాలు రావడంతో స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాల నుండి కాక పొరుగు రాష్ట్రాల నుండి కూడా అధిక సంఖ్యలో శ్రీశైలం చేరుకున్నారు. దర్శించుకునేందుకు సుమారు రెండున్నర గంటల సమయం పడుతుందని భక్తులు తెలిపారు. భక్తుల రద్దీని దష్టిలో ఉంచుకొని తెల్లవారుజామున ఐదు గంటలకి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ మహా మంగళ హారతి కార్యక్రమాలు అనంతరం భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తున్నారు. సోమవారం నుండి ఆన్లైన్ టికెట్లు ఉంచడంతో టికెట్లు కొన్న భక్తులు కూడా అధిక సంఖ్యలో శ్రీశైలం చేరుకున్నారు.

ఆన్లైన్ ద్వారానే ఆర్జిత, స్పర్శ దర్శనం టికెట్లు

శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు, ఆర్జిత సేవలు నిర్వహించుకునేందుకు ఈనెల 1 తేదీ నుండి ఆన్లైన్ ద్వారా మాత్రమే జారీ చేయడం జరుగుతుందని ఇఒ లవన్న తెలిపారు. దేవస్థానం అధికారిక వెబ్సైట్ ద్వారా మాత్రమే పొందాలని సూచించారు. ఇందులో సోమవారం 1409 మంది స్పర్శ దర్శనం టికెట్లు, గర్భాలయం అభిషేకం టికెట్లు 111, సామూహిక అభిషేకాలు 490 టికెట్లు, తదితర టికెట్లు ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకున్నట్లుగా ఇఒ తెలిపారు. రూ.150 టికెట్లను ఆన్లైన్లో 30 శాతం, కరెంటు బుకింగ్ 70 శాతం టికెట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సామాన్య భక్తులకు మంగళ బుధ గురు శుక్రవారాల్లో మధ్యాహ్నం రెండు గంటల నుండి 4:00 వరకు ఉచిత స్పర్శ దర్శనం యధావిధిగా ఉంటుందని ఆయన తెలిపారు. ఆన్లైన్లో టికెట్ పొందిన వారు హార్డ్ కాపీని వెంట తీసుకు రావాలని ఉదయం తెల్లవారుజామున 4:30 గంటలకు వారికి స్పర్శ దర్శనం కల్పించబడుతుంది అని తెలిపారు. ఆధార్ కార్డు తీసుకురావాలని సూచించారు.



చెక్కును అందజేస్తున్న ఎంపిపి నాగభూషణం రెడ్డి, చైర్మన్ చలం రెడ్డి

పేదలకు అండగా సిఎం రిలీఫ్ ఫండ్

ప్రజాశక్తి - బేతంచెర్ల

పేద, బడుగు, బలహీన వర్గాలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉండగా నిలుస్తోందని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డిలు అన్నారు. బేతంచెర్ల పట్టణం బేగరి పేటకు చెందిన భరత్ గత కొంతకాలంగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకుంటూ నయం కానందున మెరుగైన వైద్యం కోసం వైద్యం చేయించుకోవడానికి తగిన ఆర్థిక స్తోమత లేనందున సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. మంత్రి బుగ్గన చొరవతో రూ.లక్ష 20 వేలు మంజూరు కావడంతో చెక్కును ఎంపీపీ, చైర్మన్ బాధితుడు తండ్రి మాధవ కృష్ణ సమక్షంలో సోమవారం అందించారు. కౌన్సిలర్ కోట్ల మధు, చింతల నాగిరెడ్డి, బొల్లి రమేష్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

న్యాయ రాజధాని అంటూ

రాయలసీమకు ద్రోహం

- రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

కర్నూలును న్యాయ రాజధానిగా చేస్తానని రాయలసీమకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. రాయలసీమ స్టీరింగ్ కమిటీ విస్తృత సమావేశం సోమవారం సుండి పెంటలో రెడ్ల కళ్యాణ మండపము నందు నిర్వహించారు. సమావేశం విలేకరులతో రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడారు. సంగమేశ్వరం వద్ద బ్రిడ్జి కం బ్యారేజ్ కడితే బాగుంటుందని అన్నారు. రాయల సీమ వాసులై ఉండి రాయలసీమకు సువర్ణ అవకాశం ఉన్న బాగు చేయడం లేదన్నారు. రాయలసీమ గురించి ఎంపీలు గాని, ఎమ్మెల్యేలు ఏమి మాట్లాడటం లేదని అన్నారు. నీటి నిల్వలు తగ్గిపోయిన తెలంగాణ రాష్ట్రం ఇంకా నీటిని వాడుతున్నారని, ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కుమ్మక్కై ఈ పని చేస్తున్నారన్నారు. కర్నూలును న్యాయ రాజధానిగా చేస్తానని సిఎం జగన్ రాయలసీమా న్యాయవాదుల గొంతు కోశారన్నా రు. కర్నూలు ఉమ్మడి జిల్లాలోని గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టుల గురించి ఊసే లేదన్నారు. శ్రీశైలం దేవస్థానంలో నియామకాలపై సిటింగ్ జడ్జితో విచారించాలన్నారు. రాయలసీమలోని 52 నియోజక వర్గాలలో ఈనెల 7న సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టబో తున్నామన్నారు. కర్తవ్య దీక్షలో పాల్గొన్న దాదాపు 8 జిల్లాల వారికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మద్దతు పలికిన వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

రాష్ట్రంలో ఉద్యోగాలు శూన్యం : టిడిపి



మాట్లాడుతున్న ధర్మవరం సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-డోన్

రాష్ట్రంలో ఉద్యోగాలు శూన్యం అని డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఆదేశాల మేరకు సోమవారం డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జగనాసుర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి తెలుగుదేశంపార్టీ నాయకు లతో కలిసి జగనాసుర అవినీతి,నేరచరిత్రను వివరిస్తూ జగన్ పది తలలుతో ఉన్న బొమ్మను ఒక్కొక్క అంశాన్ని చదువుతూ, ఒక్కొక్కతలచించారు. రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని విమర్శి ంచారు. నిరుద్యోగ యువతీ, యువకులకు అవకాశాలు లేకుండా చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికే దక్కుతుందన్నా రు. బురిడీ మాటలతో అమాయక ప్రజలను మోసం చేస్తున్నా రని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు,డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, నంద్యాల జిల్లా తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి విజయ్ భట్,డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్,నంద్యాల జిల్లా బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, నంద్యాల జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు,క్లస్టర్ ఇంచార్జి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు గేదెలు మృతి

ప్రజాశక్తి - బేతంచెర్ల



పిడుగు పాటుకు బేతంచెర్ల మండల పరిధిలోని శంకరాపురం గ్రామంలో గ్రామానికి చెందిన పురుషోత్తం రెడ్డికి చెందిన రెండు పాడి గేదెలు సోమవారం మృతి చెందాయి. బాధితుడు పురుషోత్తం రెడ్డి పాడి గేదెలను పోషించుకుంటూ జీవనం కొనసాగించేవాడు. గేదెలు మరణించడంతో లక్ష ఇరవై వేల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు. విషయం తెలుసుకున్న వెటర్నరీ వసంత లక్ష్మి, పశు వైద్యురాలు శంషాద్ బేగం సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను తెలుసుకొన్నారు. బాధితుడికి ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని వారు అన్నారు.

వేసవి శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి - పగిడ్యాల

మండల కేంద్రం పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి కర్నూలు జిల్లా ఖోఖో, పాటల పోటీల వేసవి శిబిరాన్ని ఉమ్మడి జిల్లా కర్నూలు జిల్లా ఖోఖో చైర్మన్, జడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా ఖోఖో వేసవి పాటల పోటీలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పి ఈ టి రాగన్న, క్రీడా శ్రీ పీతాంబ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర సేవా సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - బేతంచర్ల

బేతంచెర్ల పట్టణంలో కర్నూలు రోడ్డు యూనియన్ బ్యాంక్ సమీపంలో బేతంచెర్ల పట్టణ ప్రజలకు, పాదచారులకు వడ్డెరసేవాసంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీని పంచాయతీ కమిషనర్ రమేశబాబు సోమవారం ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ వేసవి సీజన్లోమజ్జిగను ప్రజలకు పంపిణీ చేయడం హర్షణీయం అన్నారు. వడ్డెర సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. లంక సుబ్బరాయుడు మాట్లాడుతూ వడ్డెర్లు ఐక్యమై సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, ఉద్యోగ పరంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వడ్డెర సేవాసంఘం గౌరవ అధ్యక్షుడు మక్కల సుబ్బరాయుడు, సంఘం సీనియర్ నాయకుడు, దేరంగుల రాజు, మండల అధ్యక్ష, కార్యదర్శులు డి. సుబ్బరాయుడు దండగల లాలెప్ప,వేముల తిరుపాల్,వల్లెపు మధు, వడ్డెరసేవాసంఘం కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ ప్రారంభిస్తున్న కమిషనర్ రమేష్ బాబు

చిరుధాన్యాల పంపిణీ

ప్రజాశక్తి - చాగలమర్రి



చాగలమర్రి: పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలో రేషన్ కార్డుదారులకు చిరుధాన్యాల పంపిణీ చేస్తున్నట్లు తహసిల్దార్ విజయ్ కుమార్ తెలియజేసారు. సోమవారం చాగలమర్రి పట్టణంలోని నారాయణపల్లె రేషన్ కార్డుదారులకు సర్పంచ్ తులసమ్మ,తహసిల్దార్ విజయ్ కుమార్,వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి బాబులాల్ లు చిరుధాన్యాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డుదారులకు చిరు ధాన్యాల పంపిణీని నంద్యాల జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసారన్నారు. ఇందులో భాగంగా కార్డుదారులకు బియ్యంతో పాటు కిలో జొన్నలను ఉచితంగా పంపిణీ చేసామ న్నారు. జూన్ నుండి రాగులను కూడా పంపిణి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అబ్దుల్లా,ప్రకాష్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** మండలంలోని పార్నపల్లె, సంత జూటూరు గ్రామాల్లో రేషన్ షాపు నందు జొన్నలు పంపిణీ చేశారు. పార్నపల్లి సర్పంచ్ షేక్ షబ్బీర్ అహ్మద్ మాట్లాడారు. ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా రాగులు, జొన్నలు పంపిణీ చేయడం హర్షణీయం అన్నారు. వీఆర్వో తిరుపాల్, తదితరులు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో ఉద్యమం



బేతంచెర్ల: మాట్లాడుతున్న రమేష్ కుమార్, చిత్రంలో నాయకులు



నందికొట్కూరు: జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



ఆత్మకూరులో ర్యాలీగా వస్తున్న నాయకులు, కార్మికులు, తదితరులు

5వ పేజీ తరువాయి..

పరిశ్రమల్లో, ప్యాక్టరీలలో కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకుంటు న్నారని తెలిపారు. నాటి వీరుల త్యాగం నేటి కార్మిక, ఉద్యోగ వర్గాలకు స్ఫూర్తి కావాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు దర్శనం లక్ష్మణ్, మహమ్మద్ గౌస్, సీనియర్ నాయకులు టి.మద్దు లు, ఎం.శ్రీనివాస మూర్తి, రామరాజు, సద్దాం హుస్సేన్, సిఐటియు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట లింగం, మాజీ జిల్లా అధ్యక్షులు ఎస్.మస్తాన్ వలి, కార్మికులు పాల్గొన్నారు. యుటిఎఫ్ నాయకులు గోపాల్, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్, వినీత్, మధు కిరణ్ తదితరులు పాల్గొన్నారు. **సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక ప్రదర్శన :** కేంద్రంలో మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులపై దాడి చేస్తుందని సిఐటియు నాయకులు ఆరోపించారు. మేడే దినోత్సవం సందర్భంగా ఎన్జీవోస్ కాలనీలోని సిపిఎం కార్యాలయం నుండి నంద్యాల ఎమ్మార్వో కార్యాలయం వరకు కార్మిక ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం వద్ద సిఐటియు పట్టణ కార్యదర్శి మహమ్మద్ గౌస్ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కార్యదర్శి ఏ.నాగరాజు మాట్లాడారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నిర్మల, అంగన్వాడీలు, ఆశాలు, కార్మికులు పాల్గొన్నారు. **ఎల్ఐసి కార్యాలయం వద్ద :** నంద్యాలలోని ఎల్ఐసి కార్యాలయంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నంద్యాల బ్రాంచ్ కార్యదర్శి ఏ.రమేష్ బాబు ఆధ్వర్యంలో యూనియన్ అధ్యక్షురాలు డి.హరిప్రియ యూనియన్ జెండాను ఆవిష్కరించారు. **నంద్యాల పట్టణంలో 20 చోట్ల జెండా ఆవిష్కరణలు: నంద్యాల :** అంతర్జాతీయ 137వ కార్మిక దినోత్సవం సందర్భంగా నంద్యాల పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో 20 చోట్ల జెండావిష్కరణలు జరిగినట్లు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్ జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, పట్టణ ఉపాధ్యక్షులు శ్రీనివాసమూర్తి, కోశాధికారి వెంకట లింగం తెలిపారు. **నంద్యాల అర్బన్ :** నంద్యాల పట్టణంలోని 25 సెంటర్లలో ఎఐటియుసి ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని నాలుగు సెంటర్లలో సిఐటియు ఆధ్వర్యంలో మండల కార్యదర్శి సుబ్బయ్య అధ్యక్షతన వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ జెండా ఆవిష్కరించారు. అలాగే సివిల్ సప్లై హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ రాయలసీమ ఇంచార్జి సుబ్బారెడ్డి జెండా ఆవిష్కరించారు. అంగన్వాడీ నాయకురాలు రోజా రమణి, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ:** నియోజకవర్గంలోని సిరివెళ్లలో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జెండానును ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు ఆవిష్కరణ చేశారు. డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శివ, ఆటో యూనియన్ నాయకులు జిల్లెల్ల మియా హుస్సేన్, కార్మికులు పాల్గొన్నారు. అలాగే ఉయ్యాలవాడలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బాల వెంకట్ జెండాను ఆవిష్కరించారు. ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయం వద్ద, నాలుగు రోడ్ల కూడలి వద్ద సిఐటియు ఆధ్వర్యంలో జెండాను అధ్యక్షులు తాళ్ల శ్రీనివాసులు, కార్యదర్శి రమేష్ బాబులు ఆవిష్కరించారు. మున్సిపాలిటీ, ఆటో కార్మికులు పాల్గొన్నారు. **పాణ్యం :** పాణ్యంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు, కే భాస్కర్, వెంకట్, శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బత్తిని ప్రతాప్‌లు జెండావిష్కరణ చేసి మాట్లాడారు. ఆటో, హమాలీ, గ్రామపంచాయతీ, స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొన్నారు. **కోవెలకుంట్ల :** స్థానిక జమ్ములమడుగు సర్కిల్‌లో భగత్ సింగ్ హమాలి యూనియన్ ఆధ్వర్యంలో రాయలసీమకలా వేదిక జిల్లా కార్యదర్శి అప్పఏపోగుల వెంకటసుబ్బయ్య జెండా ఎగురవేశారు. యూనియన్ గౌరవాధ్యక్షులు యగ్గొని ఓబులేసు, అధ్యక్షులు నారాయణ, ఉపాధ్యక్షులు కంబగిరి రాముడు, కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి చక్రవర్తి, రంగడు, మద్దిలేటి, యువ సమాఖ్య సభ్యులు రాంపుల్లయ్య, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల:** మే డే స్ఫూర్తితో కార్మికులందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, సిఐటియు జిల్లా నాయకులు వై.ఎల్లయ్య, వైబి. వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆర్. ఈశ్వరయ్యలు కార్మికులను, కర్షకులను కోరారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సిఐటియు జెండాలను ఎగరవేశారు. స్థానిక పాత బస్టాండు భారత్ బేకరీ సమీపంలో బహిరంగ సభ కార్యక్రమం సిఐటియు జిల్లా నాయకుడు వైబి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన సభ జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ మాట్లాడారు.సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎన్.బాలయ్య,బి.సంజీవ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.రహమతుల్లా, యస్.ఖాజా,ఎస్.కె.బాష,కె. రాజబాబు, ఎన్.కె.నాగలక్ష్మి, ఆర్.వెంకటలక్ష్మి, ఎస్ గుల్జార్ బీ,యస్.హుశేన్ బాష,సి.రాజు,వై.రాఘవరెడ్డి, పి.మల్లికార్జున, కె.రాముడు, ఎస్.మదార్ వలి,రంగడు, తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** కార్మికులు, కర్షకులు తమ హక్కులకై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి పొట్టి శ్రీరాములు సర్కిల్, పటేల్ సెంటర్ పాత బస్టాండ్‌ల మీదుగా జై కిసాన్ పార్కు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభ నిర్వహించారు. వ్యకాసం జిల్లా సహా కార్యదర్శి ఎం కర్ణ, ఈశ్వరమ్మ, సిఐటియు పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ, పట్టణ అధ్యక్షులు ఆర్ జయరాణి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దక్క.కుమార్, రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, నాగన్న, టాటా మ్యాజిక్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కెవి మదిలేటి, మునిస్వామి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు నజీరునిస, మంజుల, రైతు సంఘం నాయకులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలో 10 కేంద్రాలలో సిఐటియు జెండాను ఎగురవేశారు. అనంతరం పట్టణంలోని సుదర్శన వర్మ భవనం నుంచి బస్టాండ్, గౌడ్ సెంటర్, కప్పలగుంట, తిక్కయ్య స్వామి దర్గా, పాత బస్టాండ్ వరకు కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసు రత్నం, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రజాక్, రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్ మాట్లాడారు. నాయకులు పాల్గొన్నారు. **పాముల పాడు:** పాములపాడు, లింగాల, నాగంపల్లి గ్రామం లో ఎర్ర జెం డాను ఎగరవేశారు. సిపిఎం సీనియర్ నాయకులు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్, సీనియర్ నాయకులు బి రామేశ్వరరావు, మండల కార్యదర్శి సామన్న మాట్లాడారు. నాయకులు వెంకటేశ్వరరావు, బాలయ్య, ఎస్సార్ రమణ, హనుమంతు, ఏసేపు, బాల యేసు, పురుషోత్తం, చెన్నయ్య, మధు, బాష, జయరాజు, ఆంజనేయులు పాల్గొన్నారు. **పగిడ్యాల:** మండలంలోని నెహ్రూ నగర్ గ్రామంలో కార్మిక జెండాను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి పకీర్ సాహెబ్ ఆవిష్కరించారు. వ్యకాస జిల్లా నాయకుడు ఈశ్వరమ్మ, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు. ప్రాతకోటలో సిపిఎం మండల కార్యదర్శి అబ్దుల్ మజీద్ కార్మిక జెండాను ఆవిష్కరించారు. **డోన్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నర్సింహులు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వెంకటసుబ్బారెడ్డి, జిల్లా పూర్వ గౌరవాధ్యక్షులు ఎన్.ఎస్. బాబు, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం శెట్టి, డోన్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్,ప్యాపిలి మండల అధ్యక్షుడు బొజ్జన్న,ప్రధాన కార్యదర్శి నరసింహరెడ్డి యుటిఎఫ్ పతాకావిష్కరణ చేశారు. సీనియర్ నాయకులు బి.వై.సుబ్బారాయుడు, నాయకులు పాల్గొన్నారు. **ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో..** డోన్ ఆర్టీసీ డిపో నందు ఎంప్లాయిస్ యూనియన్ సీనియర్ నాయకులు కె మేఘవర్ణుడు పతాక ఆవిష్కరణ చేశారు. డిపో క్లర్క్ సుదర్శన్, లీడింగ్ హ్యాండ్ గోపాల్, సెక్రెటరీ ఐవిఆర్ రెడ్డి, ప్రెసిడెంట్ మౌలాలి,టీఎస్ రావు, చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు. **గడివేముల :** సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో, ఆటో స్టాండ్ 2 చోట్ల మేడే కార్యక్రమం నిర్వహించారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు చెన్నమ్మ అధ్యక్షతన మేడే నిర్వహించారు. సిఐటియు జిల్లా నాయకురాలు జి నాగమణి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు వసుధమ్మ, ఎల్ల సుబ్బయ్య మాట్లాడారు. సిఐటియు, స్వచ్ఛభారత్ ఆటో యూనియన్, హమాలీ, ఆశ వర్కర్స్, వీఆర్ఏ నాయకులుపాల్గొన్నారు. **ప్యాపిలి:** సిఐటియు యూ మండల కార్యదర్శి చిన్న రహిమాన్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచా యతీ ఆవరణంలో జెండా ఎగురవేశారు. సిఐటియు మండల అధ్యక్షులు పి. రామాంజనేయులు ఎలక్ట్రిషన్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. **వెలుగోడు:** స్థానిక సిఐటియు కార్యాలయం, ఆటో స్టాండ్, బస్టాండు, జగదాంబ రైస్ మిల్లు, వెలుగోడు మేజర్ గ్రామ పంచాయతీల వద్ద స్వచ్ఛభారత్ స్టేట్ డైరెక్టర్ ఫాతిమా, వెలుగోడు ఎంపిపి లాలం రమేష్, వెలుగోడు సర్పంచ్ జయపాల్, యుటిఎఫ్ జిల్లా నాయకులు రామకృష్ణ, సిఐటియు జెండాలను ఎగుర వేశారు. సిఐటియు మండల అధ్యక్షులు నాగమోహన్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామదాసు, మహమ్మద్ రఫీ మాట్లాడారు. **కొత్తపల్లి:** కొత్తపల్లి బస్టాండ్ సెంటర్లో సిఐటియు జెండాను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిఎన్ స్వాములు ఆవిష్కరించారు. సిఐటియు నాయకులు దాసు, హరిత, రైతు సంఘం నాయకులు జి దాసు, అంగన్వాడి కార్యకర్తలు, సిపిఎం నాయకులు చిన్నచిన్నయ, సత్యరాజు, ధర్మరాజు, దేవకుమార్, గోపాల్ పాల్గొన్నారు. **బండి ఆత్మకూరు:** మండలంలోని మణికంఠపురం, బండి ఆత్మకూరు మార్కెట్ యార్డ్, బండి ఆత్మకూరు బస్టాండ్ నందు సిఐటియు నాయకులు జెండాలను ఆవిష్కరించారు. నాయకులు రామచంద్రుడు, డేవిడ్, సుబ్బరాయుడు, రాజేష్ మాట్లాడారు.



బనగానపల్లెలో..



ఆళ్లగడ్డలో..





డోన్ : యుటిఎఫ్ ఆధ్వర్యంలో...



డోన్: ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో...



పాములపాడులో..